WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 208 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 24 జూలై 2025 | వెల : 2-00



## ఏఐతో ఉద్యోగాలు

- క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతిలో గేమ్ చేంజర్
- ఎవ్వరూ క్వాంటమ్ గురించి మాట్లాడనప్పుడు తాము క్వాంటమ్ కంప్యూటింగ్ యూస్ కేసుల గురించి మాట్లాడుతున్నాం
- ఏపీ ఇప్పుడు ఏఐని అడాప్ట్ చేసుకుని హ్యాకథాన్‌లు నిర్వహిస్తోంది
- ఏఐ మంత్రిని కలిగి ఉన్నా మొదటి దేశం యూఏఈ
- ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

స్వర్ణసాగరం అమరావతి

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మన మిత్ర ద్వారా మెరుగైన సేవలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. గతంలో ఎయిర్‌పోర్ట్ ఎలా ఒక ప్రాంతం రూపురేఖలు మార్చిందో చూశామని - మిగతా3లో

# గ్లోబల్ గేట్‌వే ఏపీ



- అపార అవకాశాలున్నాయి.. పెట్టుబడులతో రండి
- యూఏఈ పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్ర బాబు పిలుపు
- ఏడాదిలో 120 బిలియన్ డాలర్ల
- పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం
- పారిశ్రామికవేత్తలకు నమ్మకం ముఖ్యం
- నేనే వారికి సమన్వయకర్తగా ఉంటా
- ఏపీలో విస్తృతంగా వనరులు ఉన్నాయి
- భారత్‌కు వచ్చాక ముందు ఏపీని చూడండి
- ఇన్వెస్టోపియా గ్లోబల్-ఏపీ సదస్సులో సీఎం

స్వర్ణసాగరం అమరావతి

అంతర్జాతీయ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గేట్‌వేగా మారుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. తూర్పు తీరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్.. ఉత్తర-దక్షిణ భారతాలకు వారధిగా నిలుస్తోందన్నారు. ఏపీని సందర్శించిన తర్వాతే భారత్‌లో ఇతర ప్రాంతాలకు వెళ్లాలని పారిశ్రామికవేత్తలకు సూచించారు. రాష్ట్రంలో అపార అవకాశాలున్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. పెట్టుబడులు వస్తేనే సంపద సృష్టికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఏడాది కాలంలో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించే విధానాలకు రూపకల్పన చేశామని తెలిపారు. పెట్టుబడులు పెట్టడానికి నమ్మకం ముఖ్యమని, రాష్ట్రంలో కొత్తగా నెలకొల్పే ప్రాజెక్టులు, పారిశ్రామిక పెట్టుబడులకు తాను సమన్వయకర్తగా వ్యవహరిస్తానని చెప్పారు. ఆచరణాత్మక ప్రతిపాదనలతో వచ్చి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. యూఏఈ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో నిర్వహించిన 'ఇన్వెస్టోపియా గ్లోబల్-ఆంధ్రప్రదేశ్' సదస్సులో చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సీఎం, యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్‌తౌఖ్‌అల్ మర్రి సమక్షంలో - మిగతా3లో



## లోక్‌సభలో ప్రధాని సమక్షంలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ

- సమాధానం ఇవ్వనున్న రాజ్‌నాథ్ సింగ్
- లోక్‌సభలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ కోసం 16 గంటల సమయం
- అటు రాజ్యసభలో కూడా ఆపరేషన్ సింధూర్‌పై చర్చ



## ట్రంప్ 25 సార్లు అన్నారు

- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ
- "కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా..?
- ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి..
- అసలు ట్రంప్ ఎవరు..? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడంలేదు

# కమిటీల్లో వారికే ప్రాధాన్యత



- అనుబంధ విభాగాలన్నీ ఫోకస్డ్‌గా ముందుకెళ్లాలి
- ఆర్గనైజేషన్ స్ట్రక్చర్‌పై సీరియస్‌గా దృష్టిపెట్టాలి
- కమిటీల నియామకాలు పకడ్బందీగా చేయాలి
- ఎక్కడా పొరపాట్లకు తావు ఇవ్వకూడదు
- కొన్ని విభాగాలు మరింత ఫోకస్‌గా పనిచేయాల్సిన అవసరం ఉంది

స్వర్ణసాగరం తాడేపల్లి

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షుడు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్‌తో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. అనుబంధ విభాగాలన్నీ ఫోకస్డ్‌గా ముందుకెళ్లాలని.. ఆర్గనైజేషన్ స్ట్రక్చర్‌పై సీరియస్‌గా దృష్టిపెట్టాలన్నారు. కమిటీల నియామకాలు పకడ్బందీగా చేయాలని.. ఎక్కడా పొరపాట్లకు తావు ఇవ్వకూడదని ఆయన సూచించారు. అనుబంధ విభాగాలు గట్టిగా - మిగతా3లో



## గోదావరి పుష్కరాలకు విద్యుత్ శాఖ సిద్ధంగా ఉండాలి

- పీఎం సూర్యఘర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- రైతులకు వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేయాలి
- గోదావరి పుష్కరాలకు విద్యుత్ శాఖ సిద్ధంగా ఉండాలి

స్వర్ణసాగరం రాజమహేంద్రవరం

క్షేత్రస్థాయిలో సూర్యఘర్, ఆర్డీఎస్‌ఎస్ (విద్యుత్ పంపిణీ సంస్థల పునర్వ్యవస్థీకరణ పథకం) పనులు వేగవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. విద్యుత్ శాఖ - మిగతా3లో



## దాడి చేస్తే మరాఠీలో మాట్లాడేస్తారా?

- తమిళ అనుభవాన్ని చెప్పిన గవర్నర్
- 'ఎవరైనా అకస్మాత్తుగా వచ్చి, మరాఠీలో మాట్లాడమంటూ ఆ భాష రానివారిపై దాడి చేస్తే, వారు వెంటనే మరాఠీలో మాట్లాడగలుగుతానా?
- అలా చేస్తే అది మహారాష్ట్రకే హాని కలిగిస్తుంది'



## నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధం

- భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు అధికారం ఉంది.
- ఈ ఎన్నికలు 1952 నాటి ప్రెసిడెన్షియల్ అండ్ వైస్ ప్రెసిడెన్షియల్ ఎలక్షన్స్ యాక్ట్, 1974 నాటి ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించనున్నారు
- జగ్‌దీప్ ధన్‌కడ్ రాజీనామా నేపథ్యంలో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం త్వరలోనే ఎన్నికల షెడ్యూల్

# 'నేను పవన్‌ను.. అన్ని చోట్లా ఉంటా'..



- వాళ్లందరికీ కలిపి వాత పెట్టిన పవన్‌కల్యాణ్
- సత్యానంద్ జీవిత పాఠాలు నేర్పారు..
- ఫిల్మ్ మేకింగ్‌కు కుల, మతాలు లేవు..
- నా గురువు సత్యానంద్ ఉత్తరాంధ్ర ఆటాపాట నా గుండెల్లో అణువణువునా నింపేశారు
- చిన్నప్పటి నుంచి నాకు కోరికలు ఉండేవి కావు
- అన్యాయం జరిగితే ఎదురుదాడి చేయాలని అనిపించేది

స్వర్ణసాగరం విశాఖపట్నం

తనకు విశాఖతో మంచి అనుబంధం ఉందని అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. ఇదే విషయాన్ని చెబితే.. 'పవన్‌కల్యాణ్ ఎక్కడికి వెళ్తే అక్కడే పుట్టాను.. అక్కడే పెరిగాను అంటాడు' అంటూ కొందరు విమర్శిస్తుంటారని వాళ్లంతా కూపస్థమండూకాలని, అంతకు మించి ఆలోచించలేరని చురకలంటించారు. తన పేరే పవన్ అన్న ఆయన.. అంతా ఉంటానని అన్నారు. పవన్‌కల్యాణ్ కీలక పాత్రలో నటించిన పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతికృష్ణ దర్శకులు. నిధి అగర్వాల్ కథానాయిక. ఏఎం రత్నం నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా విశాఖలో ప్రీ-రిలీజ్ వేడుక జరిగింది. "విశాఖతో నాకు మంచి అనుబంధం ఉంది. నటనలో ఓనమాలు ఇక్కడే దిద్దుకున్నా. నా గురువు సత్యానంద్ ఉత్తరాంధ్ర ఆటాపాట నా గుండెల్లో అణువణువునా నింపేశారు. ఆయన వద్ద నటన కాదు.. ధైర్యంగా ఎలా ఉండాలో నేర్చుకున్నా. ఆయన నాకు జీవిత పాఠాలు నేర్పారు. చిన్నప్పటి నుంచి నాకు కోరికలు ఉండేవి కావు. అన్యాయం జరిగితే ఎదురుదాడి చేయాలని అనిపించేది. సినిమాలు చేయాలని, డబ్బులు సంపాదించాలని - మిగతా3లో

## నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధం

**న్యూఢిల్లీ:** ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ రాజీనామా అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం తదుపరి ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు అధికారం ఉంది. ఈ ఎన్నికలు 1952 నాటి ప్రెసిడెన్షియల్ అండ్ వైస్ ప్రెసిడెన్షియల్ ఎలక్షన్స్ యాక్ట్, 1974 నాటి ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించనున్నారు. జగ్‌దీప్ ధన్‌కడ్ రాజీనామా నేపథ్యంలో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనుంది. కాగా ఈ ప్రక్రియకు సంబంధించిన ఇప్పటికే పలు కీలక కార్యాచరణలు ప్రారంభమైనట్లు కమిషన్ వెల్లడించింది. లోక్‌సభ, రాజ్యసభలకు ఎన్నికైన, నామినేట్ అయిన సభ్యులతో కూడిన ఓటర్ల జాబితాను తయారు చేసినట్లు తెలిపింది. అలాగే రిటర్నింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌లను కూడా ఖరారు చేశారని సమాచారం. త్వరలోనే ఉపరాష్ట్రపతి ఎ?న్నికలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ పీ. పవన్ తెలిపారు.

## గాజాలో పెరుగుతున్న ఆకలి చావులు..

### 48 గంటల్లో 20 మంది మృతి




ఇజ్రాయెల్ బలగాల దిగ్బంధనంలో విలవిల్లాడుతున్న గాజా ప్రాంతంలో ఆకలి చావుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. గడచిన 48 గంటల్లో ఈ ప్రాంతంలో 20 మంది ఆకలితో మరణించారని హమాస్ మంగళవారం ప్రకటించింది. ఇది దిగ్భ్రాంతికర పరిణామమని పాలస్తీనాలో హమాస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆరోగ్యశాఖ డైరెక్టర్ మునీర్ అల్ బరష్ అన్నారు. గాజాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి మొత్తం 88 మంది ఆకలి చావులకు గురయ్యారనీ, వారిలో 20 మంది గత రెండు రోజుల్లోనే మృతిచెందడం విషమిస్తున్న పరిస్థితికి అద్దంపడుతోందని బరష్ ఆవేదన వ్యక్తంచేశారు. కాగా గాజాలో ఇప్పటివరకు తీవ్ర పోరాటానికి దూరంగా ఉన్న ప్రాంతాల్లోకి ఇజ్రాయెల్ బలగాలు చొచ్చుకుపోతున్నాయి. ఇజ్రాయెల్ సైన్యం యథేచ్ఛగా మారణహోమం కొనసాగిస్తోంది.

# 2498(ఏ) కేసుల్లో హడావుడి అరెస్టులు వద్దు

వరకట్న వేధింపుల కేసుల విషయంలో సుప్రీంకోర్టు తాజాగా ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ 498 (ఏ) కేసు దుర్వినియోగాన్ని అడ్డుకోవడమే లక్ష్యంగా 2022లో అలహాబాద్ హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను సమర్థించింది. వరకట్న వేధింపుల కేసుల్లో భర్త లేదా అతడి కుటుంబ సభ్యులను తొందరపడి అరెస్ట్ చేయరాదని స్పష్టం చేసింది. దేశంలో ఇటీవలి కాలంలో వరకట్న వేధింపుల కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. చిన్న చిన్న కారణాలతో విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కడం ఒకటైతే.. వరకట్నం కోసం వేధిస్తున్నారంటూ భర్త, అత్తమామలు, ఇతర బంధువులపై 498 (ఏ) కేసులు వేయడమూ మనం చూస్తున్నాం. కొన్ని సందర్భాల్లో ఇవి తప్పుడు కేసులని న్యాయస్థానాల్లో తేలడం, పిటిషనర్లకు హెచ్చరికలు, జరిమానాలు విధించడమూ వినే ఉంటాం. దేశ సర్వోన్నత న్యాయస్థానం సైతం 498 (ఏ) దుర్వినియోగమవుతోందని, అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని పలు సందర్భాల్లో వ్యాఖ్యానించింది కూడా.

ఈ నేపథ్యంలో మంగళవారం చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి, జస్టిస్ ఎ.జి.మసీహలతో కూడిన బెంచ్ కొన్ని కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసింది. వాటి ప్రకారం..

ఎఫ్ఐఆర్ నమోదైన తరువాత కనీసం రెండు నెలలపాటు ఎలాంటి అరెస్టులు చేయకూడదు. ఈ సమయం వివాద పరిష్కారానికి అవకాశం కల్పిస్తుంది. ఎఫ్ఐఆర్ నమోదైన తరువాత ఫిర్యాదులను ముందుగా ప్రతి జిల్లాలోని ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలకు రిఫర్ చేయాలి. ఈ కమిటీలో శిక్షణ పొందిన మధ్యవర్తులు, న్యాయ విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, విశ్రాంత న్యాయమూర్తులు, సీనియర్ అధికారులు లేదా వారి సహచరులు ఉండాలి. ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ సభ్యులను సాక్షులుగా న్యాయస్థానాలు పిలవకూడదు. వివాద పరిష్కారానికి ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలో జరిగే చర్చల్లో ఇరు పక్షాల వారు కనీసం నలుగురు




బంధువులు (పెద్దవాళ్లు)లను భాగస్వాములుగా చేయాలి. ఆ తరువాత ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ తదుపరి చర్యల కోసం పోలీసులు, మేజిస్ట్రేట్లకు వివరణాత్మకమైన నివేదిక సమర్పించాలి. (ఇదంతా రెండు నెలల్లోపు పూర్తి కావాలి) ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ చర్చలు జరుగుతున్న సమయంలో పోలీసులు ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడరాదు. అయితే సాధారణ విచారణను మాత్రం పోలీసులు కొనసాగించవచ్చు. కమిటీ సభ్యులకు, విచారణ అధికారులకు ప్రత్యేకమైన శిక్షణ కల్పించాలి. వివాదం ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలోనే సమసిపోతే జిల్లా జడ్జీలు క్రిమినల్ కేసులను మూసివేయవచ్చు.

దుర్వినియోగం తగ్గుతుందా?

498(ఏ) దుర్వినియోగం తగ్గేందుకు ఈ కొత్త మార్గదర్శకాలు ఉపయోగపడతాయని న్యాయ నిపుణులు చెబుతున్నారు. చాలా సందర్భాల్లో ఏమాత్రం సంబంధం లేని కుటుంబ సభ్యులు తగిన పద్ధతి లేకుండానే అనవసరమైన వేధింపులకు గురవుతూంటారని, అలాంటి వాటిని ఈ మార్గదర్శకాల అమలుతో అరికట్టవచ్చునని వారు వివరిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. సుప్రీంకోర్టు తాజా నిర్ణయానికి దారి తీసిన కేసులో భర్తతోపాటు అతడి తండ్రిని కూడా సుమారు వంద రోజులపాటు జైలు నిర్బంధం అనుభవించాల్సి వచ్చింది. వరకట్నం కోసం వేధిస్తున్నారంటూ భార్య వేసిన కేసులో హత్యాయత్నం, మానభంగం వంటి ఆరోపణలూ చేయడంతో ఆ పరిస్థితి ఏర్పడింది.

# జస్టిస్ వర్మ కోసం టాప్ లాయర్లు..

# విచారణకు సీజేఐ దూరం

జస్టిస్ యశ్వంత్ వర్మ నోట్ల కట్టల ఆరోపణల వ్యవహారంలో శరవేగంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకవైపు పార్లమెంట్‌లో ఆయన్ని అభిశంసించేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు.. సుప్రీం కోర్టులో ఆయన వేసిన పిటిషన్‌పై ఇవాళ కీలక పరిణామం చోటుచేసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మ పిటిషన్ విచారణ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం వైదొలిగారు. ఈ పిటిషన్‌ను విచారించేందుకు ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేయిస్తామని తెలిపారాయన. "బహుశా ఈ పిటిషన్‌ను నేను విచారణ చేయలేనుకుంటా. ఎందుకంటే.. జస్టిస్ సంజీవ్ ఖన్నా(మాజీ సీజేఐ) నేతృత్వంలో జరిగిన విచారణలో నేను భాగమయ్యాను. కాబట్టి దీన్ని వేరొక బెంచ్‌కు బదిలీ చేస్తా" అని పిటిషన్ తరఫు న్యాయవాది కపిల్ సిబాల్‌కు సీజేఐ స్పష్టం చేశారు. మార్చి 14వ తేదీన ఢిల్లీ హైకోర్టు జడ్జిగా విధులు నిర్వహించిన జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక బంగ్లాలో అగ్నిప్రమాదం సంభవించి.. కాలిన స్థితిలో నోట్ల కట్టలు కనిపించాయి. 'న్యాయవ్యవస్థలో అవినీతి..' అంటూ ఈ వ్యవహారం తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన సుప్రీం కోర్టు.. ఆయన్ని హుటాహుటిన అలహాబాద్ హైకోర్టుకు ట్రాన్స్‌ఫర్ చేసింది. అదే సమయంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ముగ్గురు జడ్జిల కమిటీని ఏర్పాటు చేయించింది. ఆ కమిటీ తన నివేదికను అప్పటి చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాకు అందించగా.. ఆయన దానిని లేఖ రూపంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు పంపారు. ఆ నివేదిక ప్రకారం.. జస్టిస్ యశ్వంత్ వర్మ అవినీతికి పాల్పడ్డారని, స్వచ్ఛందంగా రాజీనామాకు ఆయన అంగీకరించలేదని, కాబట్టి ఆయన్ని తొలగించాలని ఇన్-హౌజ్ కమిటీ సిఫార్సు చేసింది. అయితే తన వాదన వినకుండానే చర్యలు తీసుకుంటున్నారని సుప్రీం కోర్టులో జడ్జి యశ్వంత్ వర్మ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారణ చేపట్టాలని ఇవాళ(బుధవారం) ఆయన తరఫు లాయర్ కపిల్ సిబాల్ సీజేఐ బెంచ్‌ను కోరారు. జస్టిస్ వర్మ తరఫున కపిల్ సిబాల్‌తో పాటు ముకుల్ రోహత్గి,



రాకేష్ ద్వివేది, సిద్ధార్థ్ లూథ్రాలాంటి టాప్ లాయర్లు వాదనలు వినిపిస్తుండడం గమనార్హం. ఇదిలా ఉంటే.. ఈ పార్లమెంట్ సెషన్‌లోనే ఆయనపై అభిశంసనకు చర్యలు నడుస్తున్నాయి. ఇలాంటి అభిశంసన తీర్మానం కోసం లోక్‌సభలో కనీసం 100 మంది, రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యులు అభిశంసన నోటీసుపై సంతకం చేయాలి. అయితే జస్టిస్ వర్మ కేసులో ఇప్పటికే 145 మంది లోక్‌సభ సభ్యులు, 63 మంది రాజ్యసభ సభ్యులు ఇప్పటికే అభిశంసన నోటీసుపై సంతకం చేశారు. జడ్జి తొలగింపు కోసం భారత రాజ్యాంగంలోని 124, 217, 218 ఆర్టికల్స్ ప్రకారం నోటీసు దాఖలైంది. అయితే.. ఎంపీలు ఇచ్చిన అభిశంసన నోటీసును స్వీకరించిన కొన్ని గంటలకే రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి అయిన జగ్దీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం.

**నెక్స్ట్ ఏంటంటే..**

లోక్‌సభ స్పీకర్ , రాజ్యసభ ఛైర్మన్ సంయుక్తంగా ముగ్గురు సభ్యుల విచారణ కమిటీని నియమించనున్నారు. ఈ కమిటీలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఒకరు, ఓ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఓ ప్రఖ్యాత న్యాయవేత్త ఉంటారు. ఈ కమిటీకి నివేదిక సమర్పించడానికి మూడు నెలల గడువు ఇస్తారు. అయితే ఈ కమిటీ ముందు తన వాదనలు వినిపించేందుకు జస్టిస్ యశ్వంత్ వర్మకు అవకాశం(మూడుసార్లు) ఉంటుంది. గతంలో త్రిజడ్జి కమిటీ సమర్పించిన నివేదికతో పాటు జస్టిస్ వర్మ వాదనలు, సాక్ష్యాలను పరిశీలించాకే స్పెషల్ కమిటీ ఒక నివేదికను సమర్పిస్తుంది. ఈపై ఇరు సభల్లో ఆ నివేదికపై చర్చ జరిగాక.. అభిశంసన తీర్మానాన్నిప్రవేశపెడతారు. దానిని 2/3 మెజారిటీతో సభ్యులు ఆమోదించాక రాష్ట్రపతికి పంపిస్తారు. అప్పుడు ఆయన తొలగింపుపై రాష్ట్రపతి సంతకం చేసి ఉత్తర్వులు జారీ చేస్తారు. అయితే ప్రస్తుతం పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడుతున్నాయి. అదే సమయంలో ఆయన పిటిషన్ సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఆగష్టు 21వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్నాయి. ఈ తరుణంలో ఆయన్ని తొలగించడం ఈ సెషన్‌లో సాధ్యం కాకపోవచ్చని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## భారత్-పాక్ వివాదంపై పాతపాటే ఎత్తుకున్న అమెరికా.. దీటుగా జవాబిచ్చిన భారత్

భారత్-పాక్ విషయంలో అగ్రరాజ్యం అమెరికా మళ్లీ పాతపాటే ఎత్తుకుంది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల తగ్గింపులో అమెరికా పాత్ర కీలకమని పేర్కొంది. అంతర్జాతీయ శాంతి, భద్రతల అంశంపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో జరిగిన ఉన్నత స్థాయి చర్చలో అమెరికా రాయబారి డోరతీ షియా ఈ మేరకు వ్యాఖ్యానించారు. గత మూడు నెలల్లో ఇజ్రాయెల్-ఇరాన్, భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల తగ్గింపులో అమెరికా కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. 'ప్రపంచవ్యాప్తంగా వివాదాలకు మధ్యవర్తిత్వం వహించడం, శాంతియుత పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లడంలో అమెరికా నిబద్ధతతో ఉంది. ఇటీవలే భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలన కీలక పాత్ర పోషించింది' అని యూఎన్ భద్రతా మండలి బహిరంగ చర్చలో వ్యాఖ్యానించారు.



అమె రికా వాదనపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు ఐరాస భద్రతా మండలిలో భారత శాశ్వత రాయబారి పర్వతనేని హరీష్ మాట్లాడుతూ.. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం అనేది కేవలం భారత్, పాకిస్థాన్ మధ్య నేరుగా జరిగిన సైనిక చర్చల ఫలితమేనని స్పష్టం చేశారు. పాక్ అభ్యర్థన మేరకే కాల్పుల విరమణకు అంగీకరించినట్లు వెల్లడించారు. ఈ వివాదంలో ఎవరి ప్రమేయం లేదని.. ఇదే విషయాన్ని అమెరికాకు కూడా ఇప్పటికే స్పష్టంగా చెప్పినట్లు భారత రాయబారి గుర్తు చేశారు.

## లోక్‌సభలో ప్రధాని సమక్షంలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ..




లోక్‌సభలో ఈ నెల 28 నుంచి ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగనుంది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. విశ్వసనీయ వర్గాలు ఇచ్చిన సమాచారం ప్రకారం.. లోక్‌సభలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ కోసం 16 గంటల సమయం కేటాయించారు. ప్రధాని నరేంద్రమోదీ సమక్షంలో చర్చ జరగనుంది. చర్చ ముగిసిన తర్వాత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చపై సమాధానం ఇవ్వనున్నారు. అటు రాజ్యసభలో కూడా ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగనున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే రాజ్యసభలో 9 గంటలపాటు చర్చ జరగనుంది. జూలై 29 నుంచి చర్చ చేపట్టనున్నారు. రాజ్యసభలో కూడా చర్చకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమాధానం ఇస్తారు. కాగా ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడ్డారు. మహిళలు, చిన్నారులను వదిలేసి పురుష పర్యాటకులే లక్ష్యంగా కాల్చిచంపారు. కొన్ని నిమిషాల వ్యవధిలో మొత్తం 26 మంది ప్రాణాలు తీశారు. వారిలో ఒకరు నేపాల్ జాతీయుడు కాగా, మిగతా వాళ్లంతా భారతీయులు. అయితే ఈ దాడికి ప్రతీకారంగా భారత్.. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులకు పాల్పడింది.

## ట్రంప్ 25 సార్లు అన్నారు



**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధినేత ట్రంప్ 25 సార్లు చెప్పారని దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. "కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా..? కానీ అలా చెప్పలేరు. అయినా, అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి.. కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు..? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడంలేదు. అది వాస్తవం.. " అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**మరో సారి ట్రంప్ నోట అదే మాట..**

భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్లు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణు యుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధవిమానాలు కూలిపోయినట్టు పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

## దాడి చేస్తే మరాఠీలో మాట్లాడేస్తారా?'



**ముంబై:** మహారాష్ట్రలో కొనసాగుతున్న భాషా వివాదంపై రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'ఎవరైనా అకస్మాత్తుగా వచ్చి, మరాఠీలో మాట్లాడమంటూ ఆ భాష రానివారిపై దాడి చేస్తే, వారు వెంటనే మరాఠీలో మాట్లాడగలుగుతానా?.. అలా చేస్తే అది మహారాష్ట్రకే హాని కలిగిస్తుంది' అని వ్యాఖ్యానించారు. తమిళనాడులో తాను ఉన్న సమయంలో ఇలాంటి భాషా వివాదాన్ని చూశానని తెలిపారు. ఒకరోజు రాత్రి ఒంటిగంట ప్రాంతంలో తాను కారులో ప్రయాణిస్తుండగా, రోడ్డు పక్కన ఒక వ్యక్తిపై పలువురు దాడి చేయడాన్ని తాను చూశానన్నారు. తరువాత తాను జోక్యం చేసుకుని, ఆరా తీయగా, బాధితుడు ఉత్తర భారతదేశానికి చెందిన లారీ డ్రైవర్ అని తెలిసిందన్నారు. అతను హిందీలో మాత్రమే మాట్లాడగలడని, అయితే దాడి చేసిన వారు అతనిని తమిళంలో మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నారని తెలుసుకున్నానన్నారు. భాషపై ద్వేషాన్ని వ్యాప్తి చేయడం ప్రమాదకరమని గవర్నర్ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ప్రజలను విభజించడమే కాకుండా ఇతరులు రాష్ట్రానికి రాకుండా ఉండేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాంటి పరిస్థితుల్లో కొత్త పరిశ్రమలు ఇక్కడికి రావని ఆయన హెచ్చరించారు. ప్రజలంతా పరస్పర గౌరవాన్ని పెంపొందించుకోవాలని, భాష ఎప్పుడూ హింస లేదా వివక్షకు కారణం కాకూడదని గవర్నర్ పేర్కొన్నారు. మనం మాతృభాషను చూసి గర్వపడుతూనే ఇతర బాషలను కూడా నేర్చుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. గవర్నర్ వ్యాఖ్యలను సమర్థించిన మహారాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ మాట్లాడుతూ 'మరాఠీ మన మాతృభాష. అది మనకు గర్వకారణం. అయితే ఎవరైనా మరాఠీలో మాట్లాడాలని బలవంతం చేయడం లేదా వారిపై దాడి చేయడం సరైనది కాదు. మనం కూడా మహారాష్ట్రను దాటి ఎప్పుడైనా బయటకు వెళతాం. అక్కడ ఎవరైనా తమిళం లేదా బెంగాలీలో మాట్లాడాలని డిమాండ్ చేస్తే మనం ఏం చేయగలం? అని ?ప్రశ్నించారు. అన్ని భాషలను గౌరవించాలని గిరీష్ మహాజన్ అన్నారు.

## డక్కిలి మండలంలో బహుజన సమాజ్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

స్వర్ణసాగరం ప్రతినిధి డక్కిలి



తిరుపతి జిల్లా డక్కిలి మండలంలో సంగనపల్లి రోడ్డు సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి బీఎస్పీ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం నూతన కమిటీకి ఆమోదం తెలిపారు.నూతన డక్కిలి మండలం నూతన కమిటీ సభ్యులు,బివిఎఫ్ కుదిపిగుంట వెంకటేశ్వర్లు.ఇంచార్జ్ శోకశంకర్. ఇంచార్జ్ మల్లారపు పెంచలయ్య. అధ్యక్షులు రావూరు పెంచలయ్య. ఉపాధ్యక్షులు డబ్బా బాల గురవయ్య. ప్రధానకార్యదర్శి కుమారి సాయి.కార్యదర్శి అంకుపల్లి చిన్న. ఆర్గనైజింగ్ సెక్రటరీ అంకుపల్లి శివ. తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గ కమిటీ.జిల్లా కమిటీ అధ్యక్షులు పేరాల జై చంద్ర.వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్ జోరేపల్లి వెంకటేశ్వర్లు. సుధాకర్.కె షర్మిల.భాస్కర్ గౌడ్. సూళ్లూరుపేట నియోజకవర్గం అధ్యక్షులు ఆదయ్య.మల్లికార్జున్ జిల్లా మరియు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మా కలం - సామాజిక బలం
స్వర్ణసాగరం
RNI No : APTEL/2010/15906
జాతీయ తెలుగు దినపత్రిక



# గ్లోబల్ గేట్‌వే ఏపీ

-మొదటిపేజీ తరువాయి

ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఏపీఈడీబీ), యూఏఈ ఇన్వెస్టోపియా పెట్టుబడుల అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పెట్టుబడులతో వచ్చిన మరుక్షణం నుంచే ప్రభుత్వపరంగా ప్రోత్సాహకాలు, సబ్సిడీలతో పాటు ప్రాజెక్టులు నెలకొల్పడంలో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన అన్ని అనుమతులను స్పీడ్ డూయింగ్ బిజినెస్ కింద వేగంగా మంజూరు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. అనుమతుల అంశాన్ని ముఖ్యమంత్రి కార్యాలయమే నేరుగా పర్యవేక్షిస్తుందని చెప్పారు. అమరావతిలో నాలెడ్జి ఎకానమీ, నిర్మాణ రంగాల్లో పెట్టుబడులు పెట్టొచ్చని సూచించారు. దావోస్ పెట్టుబడుల సదస్సులో యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రిని కలిసినప్పుడు రాష్ట్రానికి ఆహ్వానించానని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఆయన తొలిపర్యటనలో ఏపీకి రావడం, విజయవాడలో ఇన్వెస్టోపియా సదస్సు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఇంకా ఏమన్నారంటే..

ఎడారిలో స్వర్గం దుబాయ్..

50 డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఎడారి లాంటి దుబాయ్‌లో స్వర్గాన్ని సృష్టించిన తీరు చూస్తే నాకు అసూయ కలుగుతుంది. అక్కడి పర్యాటక ప్రాంతాలు, బీచ్‌లు సందర్శకులకు మంచి అనుభూతి కల్గిస్తాయి. 2021లో ప్రపంచమంతా కరోనా అలజడి సృష్టిస్తే.. యూఏఈ మాత్రం విభిన్నంగా ఆలోచించి ఇన్వెస్టోపియాను స్థాపించి ప్రపంచ పెట్టుబడులకు తలుపులు తెరిచింది. దుబాయ్‌లో ఇంటర్నెట్ సిటీని చూసి నేను హైదరాబాద్‌లో హైటెక్ సిటీని నిర్మించాను. 1.1 కోట్ల మంది జనాభా ఉన్న యూఏఈలో 38 శాతం మంది భారతీయులున్నారు. భారతీయులకు యూఏఈలో విస్తృత అవకాశాలు కల్పిస్తోంది. భారతీయులు కూడా ఆ దేశానికి అంతే విశ్వసనీయతతో సేవలు అందిస్తున్నారు. యూఏఈ తరహాలోనే ఏపీలో పాలనా వ్యవహారాలన్నీ ఆన్‌లైన్



ద్వారా జరిగేలా చర్యలు చేపట్టాం. ఆగస్టు నుంచి ఎవరూ ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ సేవలందిస్తాం. టెక్నాలజీని పెద్దఎత్తున వినియోగిస్తున్న రాష్ట్రంగా.. టెక్ ఫార్వార్డ్ స్టేట్‌గా ఏపీ గుర్తింపు పొందింది.

దేశ అభివృద్ధిలో ఏపీ ముఖ్య భాగస్వామి

ప్రపంచంలో ప్రస్తుతం నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ 2029 నాటికి మూడో స్థానానికి, 2047 నాటికి నంబర్ వన్ స్థానానికి చేరుతుంది. ఈ పురోగతిలో ఏపీ కూడా ముఖ్య భాగస్వామి కానుంది. రాష్ట్రంలోని అపార వనరులను సద్వినియోగం చేసుకుంటూ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. పీ4 విధానాన్ని ప్రవేశపెట్టి పేదరిక నిర్మూలన కోసం పని చేస్తున్నాం. భవిష్యత్తంతా గ్రీన్ ఎనర్జీ రంగానిదే. 5 గిగా వాట్ల దేశీయ ఉత్పత్తి లక్ష్యంతో ఏపీ ముఖ్య భాగస్వామిగా మారుతుంది. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడ ప్రాంతాల్లో విస్తృత అవకాశాలున్నాయి. దేశంలోనే మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని తీర్చిదిద్దుతాం. దీనికోసం యాక్షన్ ప్లాన్‌ను కూడా సిద్ధం చేశాం. పర్యాటకం, ఆతిథ్యం, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్, ఆయిల్ గ్యాస్, పెట్రో కెమికల్స్ రంగాల్లోనూ ఏపీలో అపారమైన అవకాశాలు, వనరులు

# కమిటీల్లో వారికే ప్రాధాన్యత

-మొదటిపేజీ తరువాయి

నిలబడినప్పుడే ఎన్నికల్లో ధీటుగా నిలబడతామన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పదాతి దళం సమర్థవంతంగా పని చేయాలని సజ్జల పిలుపునిచ్చారు.

కొన్ని విభాగాలు మరింత ఫోకస్‌గా పనిచేయాల్సిన అవసరం ఉందని.. రాష్ట్ర కార్యవర్గం బలంగా ఉన్నప్పుడు మనం బలంగా ప్రజల్లోకి పార్టీ ఇమేజ్ తీసుకెళ్ళగలుగుతామన్న సజ్జల.. ఫైనల్‌గా ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి బాటలు వేయాలన్నారు. కమిటీల ఏర్పాటుపై సీరియస్‌గా దృష్టిపెట్టాలని.. కమిటీలన్నీ పూర్తయితే 14 లక్షల నుంచి 18 లక్షల మంది సైన్యం సిద్ధమవుతారు" అని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. "అనుబంధ విభాగాలు కమిటీల నియామకాలు త్వరితగతిన పూర్తిచేయాలి. పదవులు అలంకారప్రాయంగా కాకుండా పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టాలి. పదవులు పొందిన వారంతా తగిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలి. నిర్ణీత కాల పరిమితిలో కమిటీలు పూర్తి చేయాలి. క్రియాశీలకంగా ఉండగలిగేవారికి కమిటీలలో ప్రాధాన్యత ఇవ్వాలి. మనమంతా కలిసి పార్టీని బలోపేతం చేద్దాం. మరోసారి మన నాయకుడు జగన్‌ని సీఎం చేసుకుందాం" అని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

**ప్రజల తరుపున నిలబడదాం: ఆలూరు సాంబశివారెడ్డి**

వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, అనుబంధ విభాగాల అధ్యక్షుడు ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. "అనుబంధ విభాగాలకు సంబంధించి అందరం కలిసి పనిచేద్దాం. మనమంతా కలిసి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టిపెడదాం. నేను అందరితో సమన్వయం చేసుకుంటూ



ముందుకువెళతాను. మన అనుబంధ విభాగాలు 30 ఉన్నాయి. ఇవి అన్నీ కూడా స్థానికంగా ఉన్న సమస్యలపై ఎప్పటికప్పుడు ఫోకస్ చేసి ప్రజల తరుపున నిలబడదాం. మన కార్యక్రమాలన్నీ కూడా ఎప్పటికప్పుడు మీడియాలో, సోషల్ మీడియాలో ప్రమోట్ చేసుకుని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళదాం. ..నెలకు ఒక కార్యక్రమం ఉండేలా ప్లాన్ చేసుకోవాలి. రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఏ విధంగా చేయాలనే దానిపై అందరం సమన్వయంతో ముందుకెళదాం. కమిటీల నియామకంపై ప్రధానంగా దృష్టిపెడదాం. వీలైనంత త్వరగా కమిటీల నియామకం పూర్తి అవ్వాలి. ఈ నెలాఖరికి ఎట్టి పరిస్థితుల్లో అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు నియమించుకోవాలి. ఆగష్టు నెలాఖరికల్లా గ్రామస్థాయి కమిటీలు కూడా పూర్తవ్వాలి. జగనన్నను మరోసారి సీఎం చేసుకునేందుకు మనమంతా గట్టిగా పనిచేద్దాం. ప్రజల తలరాతలు మారాలంటే, వారికి మంచి భవిష్యత్ అందాలంటే జగనన్న మరోసారి సీఎం అవ్వాలి" అని సాంబశివారెడ్డి పేర్కొన్నారు.

# రామాపురం గ్రామంలో కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠా

## తవ్వకాలు జరిపి మరీ స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ శాఖ ..

## 12వేల కల్తీ మద్యం కోటర్స్ సీసాలను స్వాధీనం

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 23

ఏపీ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారి సమాచారంతో తెలంగాణ స్టేట్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్, భారీగా స్పిరిట్ నకిలీ లేబుల్స్ భారీ కాటన్లలో కల్తీ మద్యం ఎక్సైజ్ హీల్స్, ఫోర్ వీలర్ స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసి విచారణ చేయడం జరిగింది సిండికేట్ మద్యం టెండర్ దారుల అత్యాశతో సంపాదినే ధ్యేయంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ వారి కుటుంబాల బాగు కొరకు ఇతర కుటుంబాలను నాశనం అయినా తమకు ఏమి అవుతుందని అధికారుల అండ ఉన్నంతవరకు అన్న చందంగా మేళ్లచెరువు చింతలపాలెం మఠంపల్లి మండలానికి చెందిన బడాబాబులు మద్యం టెండర్లు పొందినవారు సిండికేట్ అవతారమెత్తి హుజూర్ నగర్, కోదాడ, నియోజకవర్గాలలో,ఆంధ్రా ప్రాంతాలకు కల్తీ మద్యాన్ని అమ్మకాలు చేస్తున్నారని ఆరోపణలు వినపడుతు న్నాయి ఎక్సైజ్ శాఖ అమ్మకాలపై ఉన్న దృష్టి షాపులలో ఏ ఏ మద్యం అమ్ముతున్నారో ఎలాంటి తనిఖీలు చేయకపోవడంతో సిండికేట్ మాఫియాకు మూడు పువ్వులు ఆరు కాయల్లా కల్తీ మద్యం ఏరులై పారుతుంది. ఇప్పటికైనా అధికారులు కల్తీ మద్యానికి సహకరించిన వారి అందరి పై ప్రత్యేక నిఘావర్గాలతో జిల్లా స్థాయి అధికారులతో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గ కుండా విచారణ జరగాలని ప్రతిపక్ష నాయకులు కోరుతు న్నారు. మేళ్లచెరువు మండలంలోని రామాపురం గ్రామంలో కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠా తయారుచేసిన మద్యం సుమారు 250 కాటన్ లు ఒక్కొక్క కాటన్ లో 48 కోటర్స్ ఒక్కొక్క కోటర్ విలువ 190 రూపాయలు. మొత్తం 12వేల కల్తీ మద్యం కోటర్స్ సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రత్యేక సాక్షుల కథనం బట్టబయలైంది బుధవారం రాత్రి హుజూర్న గర్ ఎక్సైజ్ శాఖ అధికారులు జిల్లా ఎక్స్చేంజ్ అధికారులు సంయుక్తంగా రామాపురంలో కల్తీ మద్యం లో నిందితుడు శివశంకర్ స్నేహితుడు రంగి శెట్టి సైదేశ్వరరావు పొలంలో రెండు చోట్ల భారీ తవ్వకాలు చేసి దాచిపెట్టిన 250 కాటన్ల కల్తీ మద్యాన్ని ఎక్స్చేంజ్ అధికారులు తవ్వకాలు జరిపి మరి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం మద్యం దాచేందుకు తరలించేందుకు సహకరించిన జెసిబి, ట్రాక్టర్ లను సీజ్ చేసి అదుపులో తీసుకున్నారని సమాచారం ఇంకా మరిన్ని చోట్ల విచారణ జరిపే అవకాశం ఉందని ప్రత్యేక సాక్షుల వాదన 12000×190=22,80,000/- విలువ ఉండవచ్చుని అంచనా ఇంకా మరిన్ని దాడులు జరుగుతున్నాయని సమాచారం. ఇట్టి విషయాలపై ఎక్సైజ్ శాఖ మీడియాకు సమాచారం ఇవ్వ కుండా జాగ్రత్త పడడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇంత భారీ స్కామ్‌లో నిజమైన నిందితులను, సహకరించిన బడా బాబులను పక్కనపెట్టి కొసరి వ్యక్తులను పట్టుకుని తీగ లాగుతున్నట్లుగా డొంకను కదిలించే పరిస్థితి కొనసాగడం లేదని పార్టీ రంగు పూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేలా చూస్తున్నారని రామాపురం గ్రామాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. బిహారీలను తీసుకొచ్చి ఆంధ్ర వ్యకులు తెలంగాణ బడా బాబులను కలుపుకుని పెద్ద ఎత్తున కల్తీ మద్యం తయారు చేస్తుంటే ఆంధ్రా పోలీసులు చెప్పేంత వరకు తెలియదా అంటూ ఇందులో అందరి అధికారుల ప్రమేయం లేకుండా ఇంత పెద్ద దందా కోనసాగదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

## ఏఐతో ఉద్యోగాలు

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. తెలంగాణ జీడీపీలో ఎయిర్‌పోర్ట్ వల్ల ఆదాయం 17శాతం నుంచి 18శాతానికి పెరిగిందని వివరించారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో ఇవాళ(బుధవారం, జులై 23) విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్-యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై మంత్రి నారా లోకేష్ ఈ సదస్సులో ప్రసంగించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతిలో గేమ్ చేంజర్ అవుతుందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఎవ్వరూ క్వాంటమ్ గురించి మాట్లాడనప్పుడు తాము క్వాంటమ్ యూజ్ కేసుల గురించి మాట్లాడుతున్నామని తెలిపారు. ఏఐ మంత్రిని కలిగి ఉన్నా మొదటి దేశం యూఏఈ అని వెల్లడించారు. ఏపీ ఇప్పుడు ఏఐని అడాప్ట్ చేసుకుని హ్యాకథాన్‌లు నిర్వహిస్తోందని వ్యాఖ్యానించారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయని కొంతమందిలో ఆందోళన ఉందని.. అయితే పారిశ్రామిక విప్లవం మరిన్ని ఉద్యోగాలు తెచ్చిందని అన్నారు. అలా ఏఐ కూడా చాలా ఉద్యోగాలు తెస్తోందని.. ఏఐ మనకు వే ఆఫ్ లైఫ్ అని చెప్పారు. దీన్ని బేసిక్ డ్రాఫ్టింగ్‌కు వాడతానని చెప్పుకొచ్చారు లోకేశ్. ఈ సమావేశం సారాంశాన్ని సమ్మరైజ్ చేయడానికి ఏఐని ఉపయోగిస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## 'నేను పవన్‌ను.. అన్ని చోట్లా ఉంటా'..

-మొదటిపేజీ తరువాయి

ఎప్పుడూ అనుకోలేదు. ఒక అభిప్రాయాన్ని చెప్పాలనుకున్నప్పుడు ధైర్యంగా చెప్పాలని సత్యానంద్ నేర్పించారు. అన్నయ్య, వదినలు నన్ను నమ్మారు. వాళ్లే నాకు కనిపించే దైవాలు. నటన కన్నా కూడా నాకు సినిమా మేకింగ్‌పై ఆసక్తి ఏర్పడింది. నేను ఏ సినిమా చేసినా ఒక టెక్నీషియన్‌గా ఆలోచిస్తా. అందుకే నిజ జీవితంలో ఏం చేయగలనో అదే నా సినిమాల్లో చేస్తా"

**ఫిల్మ్ మేకింగ్‌కు కుల, మతాలు లేవు..**

"మనం ఈ సినిమా గురించి మాట్లాడుకుంటున్నామంటే దర్శకుడు క్రిష్ కారణం. ఆయనే ఈ కథను తీర్చిదిద్దారు. అంతేకాదు, 20-30శాతం షూటింగ్ కూడా ఆయనే పూర్తి చేశారు. వ్యక్తిగత కారణాలతో ప్రాజెక్ట్ నుంచి తప్పుకొన్నా, జ్యోతికృష్ణ ఈ మూవీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. నేను చేయాల్సిన పని మాత్రమే చేస్తా. ఫలితం దేవుడికి వదిలేస్తా. గతంలో నియంతృత్వ పోకడలు కలిగిన వ్యక్తుల్ని ఎదుర్కొన్నామంటే అది మీరిచ్చిన ప్రోత్సహమే కారణం. ఫిల్మ్ మేకింగ్‌కు కుల, మతాలు లేవు. మేమంతా మీకు ఆనందం కలిగించడానికి ప్రయత్నం చేస్తాం. అలాంటి నేను ఈ సినిమా మేకింగ్ విషయంలో భయపడుతూ ఉండేవాడిని. ప్రేక్షకులను అలరిస్తుందా? అని అనుకునేవాడిని. కానీ, క్రిష్ టీజర్ విడుదల చేసి వాటిని పటాపంచలు చేశారు"

**సినిమా ఎడ్యుకేట్ కూడా చేయాలి..**

"ఆస్కార్ విన్నర్ ఎం.ఎం.కీరవాణి లేకపోతే, 'హరి హర వీరమల్లు' మూవీ లేదు. మేమెంత బాగా చేసినా, దానిని ముందుకు తీసుకెళ్లే నేపథ్య సంగీతం, పాటలు బాగోలేకపోతే మూవీ ఆకట్టుకోదు. అకాడమీ అవార్డు విన్నర్ మనతో కలిసి ప్రచారం చేస్తున్నారంటే అది మన అదృష్టం. 'నాటు నాటు' యావత్ ప్రపంచాన్ని ఆకర్షించిందంటే, అందుకు చంద్రబోస్ సాహిత్యం, కీరవాణి సంగీతం కారణం. 'ఖుషి' తర్వాత ఈ సినిమా పూర్తిగా చూశా. సినిమా ఎంటర్‌టైన్ చేస్తే చాలని చాలా మంది అనుకుంటారు. కానీ, నా సినిమాలు ఎంటర్‌టైన్‌తో పాటు ఎడ్యుకేట్ చేయాలి. ప్రజా కంటకుడైన ఔరంగజేబు తీసుకెళ్లిపోయిన కోహినూర్ వజ్రాన్ని తీసుకురావడమే ఈ కథ. సనాతన ధర్మం అంటే, ఏ మతానికీ వ్యతిరేకం కాదు. అందరినీ కలిపేది"

**నాకు ఇవ్వటమే తెలుసు..**

"మన చరిత్రలో ఎంతో మంది గొప్పరాజులు ఉన్నా, మొఘలుల గురించి ఎక్కువగా చెప్పారు. బలమైన శరీరంతో పాటు, మనసు కూడా ఉండాలి. అందుకే మార్షల్ ఆర్ట్స్‌ను నమ్ముతాను. ఈ సినిమా ఘన విజయం సాధించాలని దేవుడిని ప్రార్థిస్తున్నా. పబ్లిసిటీ లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్లడం అలవాటైపోయింది. నా మొదటి సినిమా నుంచి ఏదో ఆడియో విడుదల వేడుక తప్పితే, 'రండి నా సినిమా చూడండి' అని ఎప్పుడూ అడగలేదు. నాకు ఇవ్వటమే తెలుసు కానీ, నేను అడగక్కర్లేదు. మీరు (అభిమానులు) అన్నీ ఇస్తారని నాకు తెలుసు" అని పవన్‌కల్యాణ్ అన్నారు. అందరి హీరోల్లాగే తన మూవీకి టికెట్ రేట్లు పెంచుకునేందుకు అవకాశం ఇచ్చిన ఏపీ సీఎం చంద్రబాబు, ఈ మూవీ విజయం సాధించాలని పోస్ట్ చేసిన మంత్రి నారా లోకేశ్‌కు పవన్‌కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

## గోదావరి పుష్కరాలకు విద్యుత్ శాఖ సిద్ధంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. పీఎం సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్ పనుల తీరును మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. పీఎం సూర్యఘర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రైతులకు వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేయాలన్నారు. గోదావరి పుష్కరాలకు విద్యుత్ శాఖ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు

## తోతాపురి మామిడి రైతులకు బిగ్ రిలీఫ్



**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్‌లోని మామిడి రైతులకు కేంద్ర ప్రభుత్వం ఊరటనిచ్చింది. తోతాపురి మామిడికి క్వింటాకు రూ. 1,490 మార్కెట్ ధరను నిర్ణయించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో ఈ ధరను చెల్లిస్తాయి. ఈ డబ్బు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుంది. కేంద్రం నిర్ణయం పట్ల రైతులు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో వ్యాపారులు, ప్రాసెసింగ్ యూనిట్లు కూడా రైతులకు అండగా నిలిచాయి.ఆంధ్రప్రదేశ్‌లో మామిడి రైతులకు ఊరట దక్కింది. తోతాపురి మామిడికి క్వింటాకు మార్కెట్ ఇంటర్వెన్షన్ ధరను రూ. 1,490గా నిర్ణయించారు. ఈ మేరకు కేంద్రం నుంచి ప్రకటన విడుదల చేశారు. కేంద్రం, ఏపీ ప్రభుత్వం 50:50 నిష్పత్తిలో మార్కెట్ ఇంటర్వెన్షన్ ధరను చెల్లిస్తాయి. ఈ డబ్బుల్ని నేరుగా రైతుల బ్యాంకు అకౌంట్‌లలో జమ చేస్తారు. ఇంటర్వెన్షన్ ధర విషయంపై స్పందించి.. ఆ సమస్యను పరిష్కరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు రైతులు ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం 2025-26 సంవత్సరానికి ఓమా కింద 1.62 లక్షల మెట్రిక్ టన్నుల మామిడిని కొనుగోలు చేయడానికి అవకాశం కలుగుతుంది.కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నిర్ణయంతో మామిడి ధరల పడిపోకుండా.. రైతులకు మేలు కలిగింది అంటున్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవనోపాధిని మెరుగుపరుస్తుంది అన్నారు. రైతుల జీవితాల్లో ఇది వెలుగులు నింపుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు చేస్తున్న కృషిని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అభినందించారు.మరోవైపు మామిడి రైతులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారు. ఆయన చొరవతో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లోని తోతాపురి మామిడి రైతులకు మద్దతుగా వ్యాపారులు ముందుకు వచ్చారు. అలాగే, చాలా ప్రాసెసింగ్ యూనిట్లు కూడా రైతులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చాయి. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి. అంతేకాదు ఏపీ ప్రభుత్వం గత వారం కూడా మామిడి రైతుల అకౌంట్‌లలో రూ. 260 కోట్లు బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేయనుంది. అలాగే తాజాగా మరో రూ. 150 కోట్లు వారి ఖాతాలకు జమ చేయబోతోంది. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం తోతాపురి మామిడి రైతుల్ని ఆదుకునే పనిలో ఉంది.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# డెయిరీ నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలి





## ఏడీ గోవర్ధన్ రెడ్డి

స్వర్ణ సాగరం ఓజిలి జూలై 23:

పాలెం డెయిరీ నిర్వహణలో జాగ్రత్తలు పాటిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని ఏడీ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.రీచా స్వంస్థ ఆధ్వర్యంలో నోకియా సహకారంతో డెయిరీ మేనేజ్మెంట్ మరియు వాల్యూ ఎడిషన్ కార్యక్రమాన్ని మండల పరిధిలోని పున్నేపల్లి పంచాయతీలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏడీ గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ద్వారా తయారు చేసే వివిధ రకాల ఉత్పత్తుల గురించి మరియు అధిక పాలు మరియు వెన్న శాతం రావడానికి తగు సూచనలను ఉత్పత్తి దారులకు తెలియచేశారు. రీచా సంస్థ అసిస్టెంట్ మేనేజర్ హేమంత్ మాట్లాడుతూ తాను కూడా ఒకప్పుడు రైతు అయినట్టు చెప్పారు. డెయిరీని సుమారు 3 సంవత్సరాల పాటు నడిపిన అనుభవం తనకు ఉన్నా, సరైన అవగాహన మరియు నిర్వహణా పద్ధతులు తెలియకపోవడంతో విఫలమైయ్యానని పేర్కొన్నారు. మీరు కూడా మీ ఊర్లో ఉన్న ఉత్పత్తిదారులు తగిన పరిజ్ఞానం మరియు నైపుణ్యాలను నేర్చుకొని పాల నుండి తయారయ్యే వివిధ రకాల ఉత్పత్తులను సవ్యంగా నిర్వహించగలరని తెలిపారు.ప్రాజెక్ట్ సూపర్వైజర్ పాపారావు మాట్లాడుతూ రీచా సంస్థ చేస్తున్న కార్యక్రమాలు మరియు స్మార్ట్ పూర్ కార్యకలాపాల గురించి వివరించారు. ఉత్పత్తిదారులు తమకు ఉన్న అనుమానాలను AD (అసిస్టెంట్ డైరెక్టర్) గారిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది రీచా కమ్యూనిటీ ముబలైజర్ వెంకటేశ్వర్లు, సీఏఐ శినయ్య, సీఏఐ గిరి, సెంటర్ ఫెసిలిటేటర్స్ మమత, అస్మా మరియు 42 మంది పాలు ఉత్పత్తిదారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జైతున్ బీ పాల్గొన్నారు.

# ఆవేదన విన్నారు.. అండగా నిలిచారు..



## మృతుని కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయం అందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ఏలూరు స్వర్ణ సాగరం

ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మృతుని కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందించి మరోసారి తన మానవత్వం చాటుకున్నారు. నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం గ్రామానికి చెందిన పటాపంచల గంగరాజు (35) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డాడు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఇంటికి మగదిక్కును కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబం దీనస్థితిని స్థానిక నేతలు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మృతుని కుటుంబానికి తనవంతుగా రూ.50 వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో బిజీగా ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం ఏలూరు క్యాంపు కార్యాలయంలో తన ప్రతినిధుల ద్వారా రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఉన్న తమకు ఆర్థిక తోడ్పాటు అందించడమే కాకుండా, తమ తరపున న్యాయస్థానంలో వాదించడానికి అడ్వకేట్ ను నియమించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకుడు యనమందల సత్యనారాయణ (నాని), ఎంపీ మహేష్ కుమార్ పీఎస్ కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు పూర్తి

### – జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సమన్వయాధికారి పద్మజ



చిత్తూరు,స్వర్ణ సాగరం, జూలై 23

జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు పూర్తి చేయడం జరిగిందని చిత్తూరు జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సమన్వయాధికారి ( డిసిఓ ) పద్మజ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం డిసిఓ చిత్తూరులోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చిత్తూరు జిల్లాలో 7 గురుకుల పాఠశాలలు ఉన్నాయని, అందులో పలమనేరులోని పాఠశాలలో ఇంటర్మీడియట్ లో 40 సీట్లు మినహా, మిగిలిన అన్ని సీట్లు భర్తీ అయినట్లు వెల్లడించారు. ఐదవ తరగతిలో ఐదు సీట్లు ఉన్నాయని .... ఆసక్తిగల విద్యార్థులకు నేరుగా చిత్తూరులోని డిసిఓ కార్యాలయానికి వచ్చి సంప్రదిస్తే సీట్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరంలో జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు వివరించారు. ఇందుకు ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు సహకరించాలని డిసిఓ పద్మజ కోరారు.

# "సందేశాత్మక చిత్రం "హరిహర వీరమల్లు"



## చిత్రం విడుదల సందర్భంగా బైక్ ర్యాలీ లో జనసేన నేత" బొబ్బేపల్లి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 23

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు మూవీ విడుదల సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1930లో ఔరంగజేబు దుష్ట పరిపాలన ఇతివృత్తం ఆధారంగా కోహినూర్ వజ్రం పూర్వాపరాలను ఈ చిత్రంలో పొందుపరిచి ప్రేక్షకులకు సందేశాత్మక విలువలు అందించే క్రమంలో సినిమా రూపొందించినట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఇటు సినీ అటు రాజకీయరంగంలో ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ సినిమా ఎంతో హాజరైన పొందుతుందని ప్రజల ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని సురేష్ నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ బైక్ ర్యాలీలో వెంకటాచల మండల కార్యదర్శి పి శ్రీహరి తోటపల్లి గూడూరు మండల ప్రధాన కార్యదర్శి రాయప్ప ముత్యాల అమర్నాథ్ బాబు మనోహర్ ముత్తుకూరు మండల నాయకులు బి అశోక్ కావలి మస్తాన్ ఎలికంగిరీష్ తదితరులు పాల్గొన్నారు. జనసేన నిర్వహించిన ఈ బైక్ ర్యాలీ స్థానికులను ఆకట్టుకుంది

# జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కె టి సి పాపారాయుడు



కనిగిరి స్వర్ణ సాగరం జూలై 23

ఒంగోలులోని విజయ పిజి కాన్ఫరెన్స్ హాల్ లో ప్రకాశం జిల్లా నూతన కమిటీ సమావేశం డాక్టర్ వెన్నపూస బ్రహ్మా రెడ్డి ఆదేశాల మేరకు డా!! కొల్లా నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగింది.జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా చిగురుపాటి చిన్నాజీ, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కె టి సి పాపారాయుడు, ట్రెజరర్ గా యం.వి.జి సంజీవ రావు ను ఎన్నుకున్నట్లు డాక్టర్ నాగేశ్వర రావు అన్నారు.డాక్టర్ నాగేశ్వర రావు మాట్లాడుతూ నూతన కమిటీ శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజల్లో పెంపొందించడంలో , అజ్ఞానం మరియు మూఢ నమ్మకాలపై పోరాటం చేయడంలో మరింత చురుకుగా పనిచేస్తుందన్న నమ్మకం ఉందని తెలియజేశారు.అదే విధంగా నూతనంగా ఎన్నికైన కమిటీ రెండు సంవత్సరాల పాటు ప్రకాశం జిల్లాలో అన్ని నియోజక వర్గాల్లో, మండలాల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని చూచించారు.ప్రతి నెలా మొదటి ఆదివారం కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. మూడు నెలలకు ఒకసారి జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. గ్రామ గ్రామాన తిరిగి మూఢ నమ్మకాలపై అవగాహన కల్పిస్తూ సభ్యుల సంఖ్య పెంచి ప్రతి ఒక్కరినీ సభ్యులుగా చేర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాష గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లా మధు రాష్ట్ర సహాయ కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు రాష్ట్ర సమత నాయకులు కొమ్మిరెడ్డి కొండమ్మ రాష్ట్ర సమాచార కార్యదర్శి మీన ధనుంజయ్ మరియు వివిధ డివిజన్ ల నుంచి విచ్చేసిన జన విజ్ఞాన వేదిక నాయకులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

## చిత్తూరు జిల్లా వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి.

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 23

చిత్తూరు జిల్లా లో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వైఎస్సార్ పార్టీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని చిత్తూరు జిల్లా వైఎస్సార్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి కోరారు బుధువారం బంగారుపాళ్యం ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న పెద్దాయన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అన్యాయంగా కూటమి ప్రభుత్వం లిక్కర్ కేసులో ఇరికించిందని, దీనికి ప్రతిఫలంగా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు తొందరలోనే ఉన్నాయని మూడు పర్యాయాలు ఎంపీగా పనిచేసిన మిథున్



రెడ్డి మచ్చలేని నాయకుడిగా తిరిగి వస్తారని కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, బలమైన నాయకున్ని అరెస్టు చేస్తే కార్యకర్తలను అణచివేసినట్లని భావిస్తున్నారని, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ని కూడా అరెస్టు చేస్తామని చెప్పడం పట్ల ఇప్పటికే కూటమి ప్రభుత్వానికి విలువ లేకుండా పోయిందని, సూపర్ సిక్స్ పథకాలు 1.ఉచిత బస్సు, 2.నిరుద్యోగ భృతి, 3.మహిళలకు ఆడబిడ్డ నిధి నెలకు 1500 రూపాయలు 4.డిగ్రీ విద్యార్థులకు కాలర్ షిప్లు, 5.ఉచిత గ్యాస్ సిలెండర్ లు, 6.రైతులకు అన్నదాత 20 వేలు రూపాయలు అమలు చేయకుండా అధికారంలోకి వచ్చిన 14 నెలలు కావస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగాన్ని లోకేష్ అమలు చేస్తున్నారే తప్ప ప్రజల సంక్షేమాలను గాలికి వదిలేసారని కిషోర్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇలా చేసే కొద్ది వైఎస్ఆర్సిపి పార్టీకి ప్రజల మద్దతు బలంగా ఉందని పార్టీ కార్యకర్తలను మభ్యపెట్టిన, భయపెట్టిన బయపడరని కిషోర్ కుమార్ రెడ్డి కూటమి ప్రభుత్వానికి హెచ్చరించారు. ఎంతమందిని అరెస్టు చేసిన నాలుగేళ్ల పాలన తర్వాత దీనికి భిన్నంగా ఉంటుందని కూటమి ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి హెచ్చరించారు

# దేశవ్యాప్తంగా డార్క్ ఫైబర్‌ను 358 కంపెనీలకు లీజు.

### గత ఐదేళ్లలో 6.70 కోట్లు సమకూరిన ఆదాయం.

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్.



ఏలూరు స్వర్ణ సాగరం

భారత్‌నెట్ ప్రాజెక్ట్ కింద దేశవ్యాప్తంగా 1,10,911 కి.మీ, ఆంధ్రప్రదేశ్‌లో 2899 కి.మీ డార్క్ ఫైబర్‌ను జూన్ 2025 నాటికి లీజుకు తీసుకున్నారని, ఈ ప్రాజెక్ట్ కింద దేశవ్యాప్తంగా 358 కంపెనీలు, ఆంధ్రప్రదేశ్‌లోని 9 కంపెనీలకు డార్క్ ఫైబర్‌ను లీజుకు ఇచ్చామని, ఈ ప్రాజెక్ట్ ద్వారా గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 6.70 కోట్లు, ఆంధ్రప్రదేశ్ నుండి రూ.20.70 లక్షలు ఆదాయం సమకూరినట్లు కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ తెలిపారు.దేశవ్యాప్తంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న డార్క్ ఫైబర్ కనెక్షన్ల మొత్తం పొడవు, గత ఐదేళ్లలో ఏపీతో సహా ఇతర రాష్ట్రాలకు డార్క్ ఫైబర్ కనెక్షన్‌లను లీజుకు ఇచ్చిన కంపెనీలు, తద్వారా ప్రభుత్వానికి ఎంత ఆదాయం సమకూరిందని పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ బుధవారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. టెలికమ్యూనికేషన్ల శాఖ డార్క్ ఫైబర్ కనెక్టివిటీకి సంబంధించి మంజూరు చేసిన టెక్నో-వాణిజ్య అమరిక, లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్‌లు షరతుల ప్రకారం టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్లు-I డార్క్ ఫైబర్ కనెక్టివిటీని అందిస్తున్నాయని, డార్క్ ఫైబర్ కనెక్టివిటీ వివరాలను సంబంధిత టిపిఎస్, ఐపిలు నిర్వహిస్తున్నాయని, దేశవ్యాప్తంగా గ్రామాల్లో బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందించడానికి డిజిటల్ భారత్ నిధి ద్వారా దశల వారీగా భారత్‌నెట్ ప్రాజెక్ట్‌ను డిపార్ట్‌మెంట్ అమలు చేస్తోందదని కేంద్ర మంత్రి బదులిచ్చారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

### కార్యక్రమం విజయవంతం చేయండి జి. హరిబాబు నాయుడు



ఐరాల,జులై 23 స్వర్ణ సాగరం

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతం చేయండి ఐరాల మండలం మండల అధ్యక్షుడు జి. హరిబాబునాయుడు. నేడు ఐరాల మండలంలోని కలికిరి పల్లి , ఇరువారం పల్లి, తెల్ల గుండ్లపల్లి ,నెల్లి మందలపల్లి, గ్రామాల్లో ఉదయం 9 గంటలకు పర్యటించనున్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మండల పరిధిలోని నాయకులు, పార్లమెంట్, నియోజకవర్గం, మండలం, అనుబంధం కమిటీ, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇన్చార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, గ్రామ కమిటీ సభ్యులు, యూనిటీ ఇన్చార్జులు, ఇన్చార్జులు, వివిధ హెూదాలో ఉన్న ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు , ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు.

# విద్యార్థులుకు పౌష్టికాహారం అందించాలి





### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం జూలై 23

మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.బుధవారం కనిగిరి లోని బీసీ-2 హాస్టల్ ను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాస్టల్ టాయిలెట్లను పరిసర ప్రాంతాలను పరిశీలించ్చారు.అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు కు అందిస్తున్న అల్పాహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ విద్యార్థులుకు మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన పౌష్టికాహారం అందిం చ్చాలన్నాలని ఆయన తెలిపారు.

# విద్య ద్వారా భవిష్యత్తు వికాసం



ఏర్పేడు స్వర్ణ సాగరం జులై 23

పిల్లల భవిష్యత్తును మెరుగుపరిచే మార్గంలో విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తింపచేస్తూ, ఎస్.ఓ.ఎస్ చిల్డ్రెన్స్ విలేజ్, నాగంపల్లిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించరు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రుల్లో విద్యాపై చైతన్యం పెంపొందించి, వారి భాగస్వామ్యం ద్వారా పిల్లల విద్యాభివృద్ధిని ఉద్దేశంగా పెట్టుకుంది.ఈ కార్యక్రమానికి జేసీఐ సంస్థ నుంచి ప్రముఖ వ్యక్తులు డా. జి. రమేష్ బాబు మరియు ఆర్‌సీకె. రాజు ముఖ్య వక్తలుగా హాజరై, విద్య సామాజిక మార్పుకు ముఖ్యాధారంగా పనిచేస్తుందని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల విద్యను ప్రోత్సహించడం ద్వారా వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లగలరని స్పష్టంగా వివరించారు.బత్తినయ్య కాలనీ, ఊరందూరు ఎస్సీ కాలనీ, అక్కుర్తి ఎస్టి కాలనీ, పంగూరు, ఎల్లంపల్లి, అరుంధతివాడ, చిన్నన్నపేట అబ్బాబట్లపల్లిల నుంచి మొత్తం 120 మంది కేర్‌గివర్స్ పాల్గొని, విద్య విలువ, పాత్ర, మరియు పిల్లల భవిష్యత్తుపై దాని ప్రభావం వంటి అంశాలపై లోతుగా అవగాహన పొందారు.ఈ కార్యక్రమాన్ని ఫ్యామిలీ ఎస్ ఓ ఎస్ స్ట్రెంగ్తెనింగ్ ప్రోగ్రాం భాగంగా నిర్వహించగా, దీనికి ఎస్.ఓ.ఎస్ కుటుంబ బలోపేత కార్యక్రమ లొకేషన్ ఇంచార్జ్ వి. సత్యనారాయణ, సహోద్యోగులు మునిరత్నం, వెంకటరమణ తదితరులు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

# తెలుగుదేశం పార్టీతోనే అందరికీ అభివృద్ధి



**- పేరం నాగరాజు నాయుడు**

ఏర్పేడు- స్వర్ణ సాగరం జులై 23

తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి అందరికీ దక్కుతాయి అని ఏర్పేడు మండల అధ్యక్షుడు నాగరాజు నాయుడు స్పష్టం చేశారు. ఏర్పేడు మండలం గుడిమల్లం%డ% పెనుమల్లం గ్రామములో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమములో పేరం నాగరాజు నాయుడు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పేరం నాగరాజు నాయుడు, పేరం ధనంజయులు నాయుడు, శివశంకర్ రెడ్డి, బత్తల గిరినాయుడు, చంద్రరెడ్డి, సూర్య నాయుడు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం



ఏర్పేడు-స్వర్ణ సాగరం జులై 23

మాస శివరాత్రి ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని పాపా నాయుడుపేటలో శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణ మహోత్సవం తిలకించి ఆ దేవదేవుని కృపకు పాత్రులు అయినారు. కమిటీ సభ్యులు ప్రతాప్ రెడ్డి, , శంకర్ నాయుడు, సీతాపతి ఆచారి , బత్తయ్య, మునిరాజా, నాటంచంద్ర శేఖర్, పాండురంగయ్య, త్రివిక్రమ్ రావు, నాగరాజు రెడ్డి, ఆలయ పూజారి రాజశేఖర్,శివ వారి ఆధ్వర్యంలో జరిగింది.

# వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద 11 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**రెండు వాహనాలతో సహా నలుగురు నిందితులను పట్టుకున్న పోలీసులు**

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం జూలై 23



వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద బుధవారం తెల్లవారుజామున అక్రమంగా తరలిపోతున్న 11 ఎర్రచందనం దుంగలను వరదయ్యపాలెం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఇందుకు సంబంధించి నలుగురు నిందితులను అరెస్టు చేశారు.ఎస్సై మల్లికార్జున కథనం మేరకు వివరాలు. వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద ఎస్సై మల్లికార్జున ఆధ్వర్యంలో పోలీస్ బృందం బుధవారం ఉదయం వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ నేపథ్యంలో ముందుగా స్కార్పియో కారు వాటి వెనుక అశోక లైలాండ్ మినీ వ్యాన్ వచ్చింది.ఈ క్రమంలో పోలీసులు రెండు వాహనాలను ఆపి తనిఖీ చేయగా మినీ వ్యాన్లో ఎర్రచందనం దుంగలు బయటపడ్డాయి.దీంతో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు వ్యాన్తో సహా ఎర్రచందనం దుంగలను పోలీస్ స్టేషన్కు తరలించారు.అరెస్టు చేసిన నిందితులలో లంక వినోద్,కృష్ణ,పెంచలయ్య,అనిల్ ఉన్నట్టు ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జున పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం 200 కేజీలు ఉంటుందన్నారు.దీనిపై కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరు పరిచి నిందితులను రిమాండ్కు పంపించారు.కాగా ఈ కేసు దర్యాప్తు ముమ్మరం చేసి ఇంకా 6 మంది నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు.

# అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు దురదృష్టకరం-వైసీపీ ఇంచార్జి దద్దాల

కనిగిరి స్వర్ణ సాగరం జూలై 23

ఆడ బిడ్డల కష్టాలు తాను కళ్లారా చూశానని,వారిని ఆ కష్టాల నుంచి బయట పడేయటానికి ఆడబిడ్డ నిధి పథకం తీసుకువచ్చానని ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ప్రతి సభలో ప్రచారం చేశారని,ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి ప్రతి నెల రూ.1500 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాది ఇవ్వకుండా ఇప్పుడేమో ఆడబిడ్డ నిధి పథకం అమలు చేయాలంటే ఆంధ్రప్రదేశ్ ను అమ్ముకోవాలంటూ మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం అంటూ కనిగిరి వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్అయనపై మండిపడ్డారు. ఎన్నికల ముందేమో సంపద సృష్టిస్తాం, సంక్షేమ పథకాలు అమ లు చేస్తామని,



ఓట్లు వేయించుకుని గద్దెనెక్కిన తరువాత సంక్షేమ పథ కాలు అమలు చేయ లేమని అనటం సిగ్గు చేటని ఆయన అన్నారు. ఎన్నికల ముందు హా మీలు ఇచ్చేతప్పుడు తెలి యదా? అప్పుడేమో ఓట్ల కోసం అడ్డమైన హామీ లిచ్చి అధికారంలోకి వచ్చాక ఇలా మాట్లాడటం సరైన పద్ధతి కాదని కూటమి ప్రభుత్వాన్ని ఇంచార్జి దద్దాల నారాయణ నిలదీశారు.అమలు చేయలేనప్పుడు ఎందుకు హామీ ఇచ్చారని ప్రశ్నించారు.18 నుంచి 59 సంవత్సరాలున్న ఒక్కో మహిళకు సంవత్సరానికి రూ. 18 వేలు చొప్పున సుమారు 2 కోట్ల మంది మహిళలకు దాదాపు రూ.33 వేల కోట్లు ఇప్పటికే ఇవ్వాల్సిందన్నారు. ఎన్నికల ముందు మహిళను ఆశపెట్టి ఓట్లేయించుకుని అధికారంలోకి వచ్చిన సంవత్సరం తరువాత కూడా వారికి డబ్బులు చెల్లించకుండా దారుణంగా నిలువునా మోసగిస్తున్న కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెపుతారని,ఆడబిడ్డ నిధి పథకం అమలు చేయకపోతే మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని ఇంచార్జి దద్దాల నారాయణ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆడబిడ్డ నిధి అమలు చేయలేమని చేతులెత్తేయడం కూటమి పాలన దగా కోరుకు నిదర్శనమని విమర్శించారు. కూటమి ప్రభుత్వ హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాట చేస్తామని బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# హెడ్మాస్టర్ తిరుపాల్ ను ఘనంగా సన్మానించిన మిక్కిలింపేట సర్పంచ్..

కొడవలూరు, స్వర్ణ సాగరం జులై 23:

మండలంలోని మిక్కిలింపేట గ్రామంలో ఎంపీపీ స్కూల్ సాధారణ బదిలీలో భాగంగా హెడ్మాస్టర్ పి తిరుపాల్ బుధవారం బదిలీ అయ్యారు.గ్రామ సర్పంచ్ కోడూరు చంద్రశేఖర్ రెడ్డి, గండవరం బిట్టు2 నీటి సంఘం చైర్మన్ కోడూరు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గౌరవ సత్కారం నిర్వహించారు. 2017 నుండి 2025 వరకు స్కూలు విద్యార్థులకు ఎన్నో సేవలు అందించి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిన హెడ్మాస్టర్ తిరుపాల్ కు అభినందనలు తెలియజేస్తూ వారిచే అందించిన సేవలపట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడూరు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మిక్కిలంపేట స్కూల్లో హెడ్మాస్టర్ తిరుపాల్ ఎనిమిది సంవత్సరాలు మా గ్రామంలోని ఎంపీపీ స్కూల్లో విద్యార్థులకు సేవలందించి ఎంతో మంచి పేరు తెచ్చుకుని విద్యార్థులకు ఉన్నత చదువులు నేర్పించినటువంటి ఘనత హెడ్మాస్టర్ కే దక్కుతుందన్నారు. ఇటువంటి ఉపాధ్యాయులు ఏ స్కూల్లో ఉన్న విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. స్కూల్ నుండి హెడ్మాస్టర్ సాధారణ బదిలీ అవ్వడంతో విద్యార్థులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గండవరం బిట్టు 2 చైర్మన్ కోడూరు సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ మహేష్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు కర్నాటి ఏడుకొం డలు, పి వేణుగోపాల్, ఉక్కాల నరసింహ, మహేంద్ర, స్కూల్ ఆయా హజారత్తమ్మ, ముత్యాల దయాకర్, కార్తీక్ సింగ్, పల్లం విజయలక్ష్మి, లక్ష్మీ, కామేశ్వరమ్మ, విద్యార్థులు




# బైక్ మీద వెళుతుండగా అదుపుతప్పి క్రిందపడి తీవ్ర గాయాలు పాలైన గోకుల కృష్ణ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

నాయుడుపేట స్వర్ణ సాగరం జూలై 23





నాయుడుపేట పట్టణానికి సమీప ంలో ఉన్నటువంటి పండ్లూరు గ్రామానికి చెందిన తేజ మరియు నెల బల్లి గ్రామానికి చెందిన నాని, చందు అనే ఇద్దరు యువకులు మొత్తానికి ముగ్గురు యువకులు నాయుడుపేట సూళ్లూరుపేట జాతీయ రహదారి మార్గంలో ఉన్నటువంటి గోకుల కృష్ణ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సెకండియర్ చదువుతూ ఉన్నారు. ఈరోజు అనగా బుధవారం కోటా వాకాడు ప్రాంతానికి దగ్గరలో ఉన్నటువంటి తూపిలి పాలెం బీచ్ కి వెళ్లి అక్కడి నుండి తిరిగి వస్తున్న సమయంలో కోట వాకాడు ప్రాంతంలో బైకు అదుపుతప్పి కింద పడడంతో ముగ్గురు విద్యార్థులకు గాయాలు అవ్వడం జరిగింది. వీరిలో పండ్లూరు గ్రామానికి చెందిన తేజ అనే విద్యార్థి తీవ్ర గాయాలు పాలయ్యాడు. గాయపడిన విద్యార్థులను కోట వాకాడు ప్రాంతం నుండి నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని రావడంతో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్రథమ చికిత్సల అనంతరం తేజ అనే విద్యార్థిని గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన చికిత్సల కొరకు 108 అంబులెన్స్ లో బంధుమిత్రుల సమక్షంలో పంపించడం జరిగింది. తీవ్రంగా గాయపడిన తేజ అనే విద్యార్థి బైక్ ని నడుపుతూ ఉండగా మిగతా ఇద్దరు విద్యార్థులు వెనక కూర్చొని ఉన్నట్లు సమాచారం. గాయపడిన విద్యార్థుల తల్లిదండ్రులు నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. తమ బిడ్డలు బాగా చదువుకొని ప్రయోజకులవుతారని ఆశపడితే ఇలా గాయాలు పాలయ్యారని తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి నుంచి గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినటువంటి తేజ ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో తెలియాల్సి ఉంది.

# దళిత,గిరిజన కాలనీలలో .. మౌలిక వసతుల కల్పనకు చొరవ తీసుకోండి




**-దళిత ,గిరిజన జిల్లా సంఘ కార్యదర్శి నందయ్య**

తిరుపతి :(శ్రీరంగరాజపురం) :స్వర్ణ సాగరం (జూలై 23)

దళిత, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య దళిత గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు,సమస్యల పైన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డి వి జి శంకర్రావు కు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా బుధవారం తిరుపతి కలెక్టరేట్లో దళిత, గిరిజనుల బృందం కలిసారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లాలో గిరిజన కాలనీలలో త్రాగునీరు,వీధి దీపాలు, డ్రెయినేజీ,రోడ్లు,విద్యుత్ సౌకర్యాలు ఇంటి స్థలాలు,భూ సమస్యలు,స్మశాన సమస్యలు ప్రధానంగా ఉన్నాయన్నారు .గిరిజనులకు ప్రభుత్వ భూములు పంచాలని, అలాగే ఫారెస్ట్ భూముల్లో కూడా సాగు చేసుకుంటున్న భూములను గుర్తించి పట్టాలు పంపిణీ చేయాలన్నారు. అధికారులు ప్రభుత్వానికి గిరిజనుల బతుకులపై నివేదికలు సమర్పించి, సూచనలు ఇవ్వాలని కోరారు. గిరిజనుల బ్రతుకు రోజు రోజుకి దిగజారి పోతుందే తప్ప, ప్రభుత్వాలు మారిన, గిరిజనుల బ్రతుకు మారలేదన్నారు. ఇప్పటికైనా గిరిజనుల ప్రధాన సమస్యలను గుర్తించాలన్నారు. స్పందించిన ఎస్.టీ కమిషన్ చైర్మన్ గిరిజనుల సమస్యలను పరిష్కరిస్తామని,గ్రామ మౌలిక వసతులకు చర్యలకు తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజనులు యన్.జయారామయ్య,యం. వెంకటేష్,బి.గోపాలయ్య, తది తరులు పాల్గొన్నారు.

# గుడిమల్లం పరశురామేశ్వర సేవలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు





ఏర్పేడు-స్వర్ణసాగరం జులై 23

గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామి దేవాలయంకు విచ్చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ,శేషావస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. గుడిమల్లం లో 2శతాబ్ధం నాటి శిలాశాసనాలు చూసి, స్వామి, అమ్మవార్లను దర్శించి, ఆలయ చరిత్ర పుస్తకాలు చదివి, తమ వెంట తీసుకెళ్లారు. రంగినేని చెంచయ్య నాయుడు చైర్మెన్ బత్తల గిరి నాయుడు,ఈవో రామచ ంద్రయ్య , నాగరాజు నాయుడు, నిరంజనబాబు నాయుడు, ఏర్పేడు ఎమ్మార్వో భార్గవి ,సిఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# "గిరిజనుల గృహ నిర్మాణాలు పటిష్టంగా చేపట్టాలి "



**అనంతపురం టిడిపి తొలి అడుగు ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి**

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 23

గిరిజనుల గృహనిర్మాణంలో ప్రభుత్వం కేటాయించిన పూర్తి సొమ్ము సద్వినియోగం అయ్యేలా నిర్మాణాలు చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వరకవిపూడి పంచాయతీ అనంతపురం గ్రామంలో తొలి అడుగు ఇంటింటి ప్రచారంలో భాగంగా స్థానిక నేత తోటపల్లి గూడూరు సహకార బ్యాంక్ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి తో పాటు స్థానిక ప్రజలను కలిసి సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయో తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలు వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడారు. తాను డి ఆర్ సి సమావేశంలో సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై అధికారుల దృష్టికి తెచ్చినట్లు వివరించారు. కోడూరు బీచ్ రోడ్డు అభివృద్ధి పనులను హోమ్ మినిస్టర్ వంగిపూడి అనిత ప్రారంభించనున్నట్లు తెలిపారుగత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శించారు. యాష్ పాండ్ కట్ట తెగిపోయిన బాధితులు 41 మందికి రూ 24 లక్షల 5200 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొణతం రఘు బాబు జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి నియోజకవర్గం సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమిరెడ్డి శృతి ముత్యాల శ్రీనివాసులు మాజీ ఎంపీపీ ఇంగిలాల నిర్మలమ్మనెల్లిపూడి సుధాకర్ మా గుంట రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీమారం రెడ్డి శిరీష్ రెడ్డి జితేందర్ రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి కోటేశ్వరరావు నాగరాజు శ్రీనివాస్ రెడ్డి సిహెచ్ శ్రీధర్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే రామచంద్రనాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం

## రేవంత్,రామచంద్రులే మా దేవుళ్ళు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు.

## పేదింటి సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం.

## - కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాలోత్ బావ్ సింగ్ నాయక్.



స్వర్ణ సాగరం డోర్నకల్,జులై 23 ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి సౌభాగ్యం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాలోత్ భావసింగ్ అన్నారు.బుధవారం డోర్నకల్ మండలం గుర్రాలకుంట గ్రామపంచాయతీ పరిధిలోని టేకులతండాలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాలోత్ భవసింగ్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా సొంతింటి కల నెరవేరేందుకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టారు. అందులో భాగంగా కొంతమంది లబ్ధిదారులకు బేస్మెంట్ లెవల్లో ఉన్న ఇళ్లకు మొదటి విడత బిల్లు లక్ష రూపాయలు తమ ఖాతాలో జమ కావడం ద్వారా లబ్ధిదారుల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే రామ చందర్ నాయక్, చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేడు పేదలకు సొంతింటి కల ఇల్లు సహకారం అయిందని,మా దేవుళ్ళు రేవంత్ రామచంద్ర నాయకులు అని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోత్ బావ్ సింగ్ నాయక్, మాట్లాడుతూ ప్రతి పేదోడికి అండగా ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని,రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్లావత్ రాంబాబు,మాలోత్ బింజీ,బానోత్ భీమేష్, ఇస్లావత్ శ్రీను, బానోత్ సక్రాం, భూక్యా సురేష్, నందు, బానోత్ శంకర్, జి కిషన్, రెడ్యా నాయక్, ఎం రవి ,భాస్కర్, లబ్ధిదారులు భానోత్ నీల శంకర్, బానోత్ కంసేలి సక్రాం, కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కును అందచేసిన మద్దిపాటి వెంకటరాజు



గోపాలపురం స్వర్ణసాగరం

దేవరపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పాకా రామకృష్ణ కరెంట్ షాక్ తో చనిపోయారు.గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక శ్రద్ధతో, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారి ద్వారా లక్ష్మీపురం గ్రామ పెద్దల సమక్షంలో పాకా రామ కృష్ణ సతీమణి బేబీ కి 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెక్కును అందించటం జరిగింది. వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి ధన్యవాదములు తెలియజేసారు

# మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం - శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

మానవ అక్రమ రవాణాకు పాల్పడిన వారికి కఠిన చర్యలు తప్పవని తెలియజేయడమైనది. జూలై 30వ తేదీన ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, జూలై 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రతి రైల్వే స్టేషన్‌లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.ఈ కార్యక్రమంలో భాగంగా, యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్ ద్వారా ప్రగతి సంస్థ, శ్రీకాళహస్తి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహకారంతో ఈరోజు శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ప్లాట్‌ఫారమ్‌లపై మరియు రైళ్లలో ప్రయాణికులకు పాంప్లెట్స్ పంపిణీ చేయడం ద్వారా మానవ అక్రమ రవాణా వల్ల కలిగే నష్టాలు, మరియు అక్రమ రవాణాకు పాల్పడే వారికి విధించే కఠిన శిక్షల గురించి వివరించడమైనది.తిరుపతి జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా సమాజంలో తీవ్రమైన నేరమని, ఇది ఒక వ్యాపారంగా మారిందని, దీనివల్ల అనేక మంది యువతీ యువకులు తమ జీవితాలను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ రకాల పనుల కోసం, ఇతర కార్యకలాపాల కోసం ఏజెంట్ల ద్వారా రైళ్లలో ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి యువతీ యువకులను తరలించడం వంటి వివిధ రూపాల్లో మానవ అక్రమ రవాణా జరుగుతుందని ఆయన తెలిపారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడే ప్రతి ఒక్కరికీ కఠినమైన చట్టపరమైన శిక్షలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. రైళ్లలో పిల్లలను తీసుకెళ్తున్న అనుమానాస్పద వ్యక్తులను గుర్తిస్తే 1098 మరియు 1800 1027 222 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. రైలు ప్రయాణంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సమాజంలో మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ మాబు సుభాని, స్టేషన్ మాస్టర్ రమేష్ కుమార్ పండిట్, ఏఎస్సై మునికృష్ణ, కానిస్టేబుల్ నారాయణ, ప్రగతి సంస్థ జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యానాది సంఘం అధ్యక్షుడు చందమామల కోటయ్య, కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ మధు కుమార్ మరియు లత పాల్గొన్నారు.

# పోలవరం పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత తో కలిసి పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



పోలవరం స్వర్ణ సాగరం

బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో రూ. 7.50 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునిక పోలీస్ స్టేషన్ భవనాల ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా స్వాగతించారు ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ,ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోలవరం, అమరావతిని అభివృద్ధికి రెండు కళ్లుగా భావిస్తున్నారు. అభివృద్ధి వేగంగా సాగాలంటే శాంతి భద్రతల పరిరక్షణ అత్యంత ముఖ్యమైనది. పోలీసింగ్ వ్యవస్థ బలోపేతానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ఈ భవనాల నిర్మాణ లక్ష్యం," అని చెప్పారు.అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,"పోలవరం ప్రాంతాన్ని రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దీనిలో భాగంగానే పోలీస్ స్టేషన్ల వంటి కీలక మౌలిక వసతుల్ని మరింత బలోపేతం చేస్తున్నాం," అని పేర్కొన్నారు.

# కుక్క పార్వతమ్మ మృతి వైసీపీ నేతలు నివాళులు,



స్వర్ణ సాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని పొయ్య ఎస్సీ కాలనీలో మంగళవారం ఇంటి వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో కుక్క పార్వతమ్మ మృతి చెందింది. బుధవారం ఆమె పార్థివ దేహానికి ఉమ్మడి జిల్లా వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కోగిల సుబ్రహ్మణ్యం నివాళులు అర్పించారు.

అంత్యక్రియల ఖర్చులకు స్వయంగా ఆర్థిక సహాయం అందించిన వాసుదేవ నాయుడు, పార్వతమ్మ యజమాన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

# విద్యార్థులకు దుస్తులు ఐడి కార్డులు వితరణ





స్వర్ణ సాగరం కె వి బి పురం:

కేవీబీ పురం మండలంలోని వేములపూడి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 30 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు, గుర్తింపు కార్డులను బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు,స్కౌట్స్ అండ్ గైడ్స్( మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ మరియు స్పోర్ట్స్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిఎం శేఖర్ యాదవ్ వితరణ చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా పి. ఎం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అందుకోవడమే తన ఆకాంక్షాన్ని తెలిపారు. భవిష్యత్తులో పాఠశాలకు అవసరమైన ఎటువంటి పనైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీపతి,రవికుమార్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ శివ శేఖర్,సి ఆర్ పి సూపర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డోర్నకల్లో ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు వాగు



## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సీఐ బి.రాజేష్

స్వర్ణసాగరం డోర్నకల్ జులై 23

భారీ వర్షాలు కురిస్తున్న నేపథ్యంలో డోర్నకల్ మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. అయితే కొంతమంది యువకులు బుధవారం మున్నేరు వాగు చూసేందుకు వెళ్లి బ్రిడ్జి పై నుండి సెల్ఫీలు దిగుతుండడంతో అప్రమత్తమైన బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ జావీద్ పాషా, హేమ సుందర్ రావు, బ్రిడ్జి పైనుండి సెల్ఫీలు దిగితే ప్రమాదలు జరిగే అవకాశం ఉందని యువకులకు అవగాహన కల్పించి అక్కడనుండి పంపించేశారు. భారీగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ భూక్యా రాజేష్, సూచించారు.జలాశయాలు, చెరువులు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తుంటాయి కాబట్టి పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని,అలాగే మత్స్యకారులు చాపల వేటకు వెళ్లొద్దని, ఎవరైనా వరదల్లో చిక్కుకున్న ప్రమాద పరిస్థితిలో ఉన్న 100 కి కాల్ చేయాలని అన్నారు

# చెట్లను పెంచండి వర్షాన్ని పొందండి

స్వర్ణసాగరం తవణంపల్లి జూలై-23



తవణంపల్లి మండల పరిధిలోని ఉత్తర బ్రాహ్మణపల్లి గ్రామంలో సుచి సంస్థ అధినేతలు పాల్ విజయ్ కుమార్, గ్లోరీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చెట్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉత్తర బ్రాహ్మణపల్లి గ్రామంలో 40 కుటుంబాలకు ఒక కుటుంబానికి రెండు టెంకాయ చెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదమరి, పూతలపట్టు, తవణంపల్లి మండలలో వ్యవసాయదారులకు గ్రామంలోని కుటుంబాలకి అగ్రికల్చర్ భూములో మరియు పెరటి తోటలో పెంపకం ఇంటింటి చెట్టు ఊరంతా వనము, చెట్లు పెంచండి వర్షాన్ని పొందండి అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుచి సిబ్బందులు శ్యామ్ ఆనంద్ కుమార్, ధనలక్ష్మి, జాకబ్, జాన్సన్, వరదరాజులు, డి చిన్నయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# డిసిసి జిల్లా అధ్యక్షుడు బాల గురువం బాబు పర్యటన.

నాగలాపురం - స్వర్ణ సాగరం,జూలై 23:



ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాగలాపురం మండల అధ్యక్షుడు షణ్ముగం ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షుడు బాలగురువం బాబు నాగలాపురం పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని,కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని,రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం కచ్చితంగా జరుగుతుందని ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వైపు మక్కువ చూపిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కే.మని,జిల్లా కార్యదర్శి ఇళయరాజా,నాగలాపురం మండల యువత అధ్యక్షుడు దావీదు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ సానిటరీ సూపర్వైజర్ ధనమ్మపై ఆరోపణలు

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ సానిటరీ సూపర్వైజర్ ధనమ్మ గారి అధికార దుర్వినియోగంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య .ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య గారు మాట్లాడుతూ, ధనమ్మ గారికి తగిన విద్యా అర్హతలు లేకపోయినా, గత ప్రభుత్వంలోనూ, ప్రస్తుత ప్రభుత్వంలోనూ సూపర్వైజర్ గా కొనసాగుతున్నారని ఆరోపించారు. ఆమెకున్న బలమైన రాజకీయ అండదండల వల్లే ఇది సాధ్యమవుతోందని, చాలా సంవత్సరాలుగా హాస్పిటల్లో సేవలందిస్తున్న మునమ్మ వంటి ఉద్యోగులను తప్పుడు కారణాలతో విధుల నుండి తొలగిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఆమె కుటుంబ సభ్యులు ఆరుగురు ఉద్యోగాల్లో ఉండగా, బంధువులను కూడా నియమిస్తున్నారని తెలిపారు.నిన్నటి దినం 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న మునమ్మను విధుల నుండి తొలగించడం చాలా దారుణమని గురవయ్య అన్నారు. తన కుమారుడు అస్వస్థతతో బాధపడుతుండడంతో మునమ్మ సెలవు పెట్టుకున్నందుకే ఆమెను తొలగించారని ఆరోపించారు. తక్కువ జీతాలతో హాస్పిటల్ పై ఆధారపడి జీవిస్తున్న వారిని తొలగించడం అమానుషమని వారు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గారు దీనిపై చొరవ తీసుకుని మునమ్మను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని గురవయ్య కోరారు.

# శ్రీకాళహస్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల సభ్యులందరికీ

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్




నిరసన కార్యక్రమం: పార్లమెంటు సభ్యులు శ్రీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారి అన్యాయమైన అరెస్టును ఖండిస్తూ, ఆయన విడుదల కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించబడుతుంది. తేదీ మరియు సమయం: 24/07/2025 (గురువారం), ఉదయం 9:00 గంటలకు. స్థలం: గాలిగోపురం వద్ద గల గాంధీ విగ్రహం, శ్రీకాళహస్తి. ప్రాముఖ్యత: ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధుల స్వేచ్ఛను హరించడం దుర్మార్గమైన చర్య. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా, మన నాయకునికి మద్దతుగా నిలబడటం మనందరి కర్తవ్యం. హాజరు: పార్టీ శ్రేణులందరూ, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల సభ్యులు, మహిళలు, యువత, పెద్దలు తప్పనిసరిగా ఈ నిరసన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి. మీ సమక్షంలో, మీ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం మరింత బలోపేతం అవుతుంది. ఐక్యత: శ్రీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారి విడుదల కోసం మనమందరం ఐక్యంగా పోరాడుదాం.జారీ: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, శ్రీకాళహస్తి.

# అరవ కొత్తూరు రోడ్డుపై క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం,

స్వర్ణ సాగరం –తొట్టంబేడు,



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఏఎంసీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు గారు మరియు శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ గారి సూచనలతో, అరవ కొత్తూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి – స్కిట్ కాలేజీ కట్టపై – క్రమేణా పెరిగిపోయిన ముళ్లకంపలు, కంపచెట్లు వలన ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, అరవ కొత్తూరు గ్రామ టిడిపి ఇంచార్జ్ తొట్టంబేడు బాలయ్య గారి వర్గీయులు స్వయంగా కట్టపై ఇరువైపులా చెట్లు, ముళ్ళకంపలు తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ చర్యతో గ్రామస్థులకు, రాకపోకలకు దారి తక్కువైన ప్రయాణికులకు మేలు జరిగిందని స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# యువత కి రక్త దానంలో మార్గదర్శకం రాజేష్ పసేలి

రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 23




యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఏపీ వైస్ ప్రెసిడెంట్ పసేలి రాజేష్ ఆధ్వర్యంలో తిరుపతి బర్డ్ ఆసుపత్రిలో ఐదు మంది యువకుల చేత స్వచ్ఛందంగా బ్లడ్ డొనేట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేష్ మాట్లాడుతూ మనదేశంలో బ్లడ్ యొక్క అవసరం ఎంతైనా ఉంది యువకులు ముందుకు వచ్చి బ్లడ్ డొనేట్ చేయడం వలన అనేక మంది రోగుల యొక్క ప్రాణాలను కాపాడిన వారం అవుతామని తెలియపరిచారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులను అభినందించడం జరిగింది.

# మంత్రి చేతుల మీదుగా ఉత్తమ్ సైన్యం తెలంగాణ లోగో ఆవిష్కరణ

స్వర్ణసాగరం జూలై / 23

హైదరాబాద్‌లోని మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసంలో వారి చేతుల మీదుగా "ఉత్తమ్ సైన్యం తెలంగాణ" సోషల్ మీడియా లోగోను వైభవంగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూర్యాపేట జిల్లాలో చేపడుతున్న వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రతి పౌరునికీ అందించాలనే లక్ష్యంతో,సోషల్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలను ఉత్తమ్ సైన్యం తెలంగాణలో బలంగా నడిపిస్తోంది అని వారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రజల మధ్యకు చేరేలా ఈ వేదిక పనిచేస్తుంది"అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు టీపీసీసీ రాష్ట్ర




జాయింట్ సెక్రటరీ ఎండి. అజీజ్ పాషా,మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు,ఉత్తమ్ సైన్యం తెలంగాణ వ్యవస్థాపకులు ఈద్పుగంటి మోహన్,పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు,పట్టణ పద్మశాలి




ప్రధాన కార్యదర్శి మరియు 3వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గంజి శివ,పట్టణ పద్మశాలి సంఘం కోశాధికారి నామని చంద్రశేఖర్,కాంగ్రెస్ కార్యకర్త నజీర్ అహ్మద్,మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రాచగున్నేరి గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమం





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

మాన్యశ్రీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు, శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి గారి ఆదేశానుసారం, సుపరిపాలన దిశగా 'డోర్ టు డోర్' కార్యక్రమంలో భాగంగా ఈరోజు రాచగున్నేరి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎగువ వీధి, తొండమనాడు హరిజనవాడ ప్రాంతాలలో ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వ పాలన విశేషాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్షింతల కృష్ణయాదవ్ గారు, శ్రీ రంగినేని చెంచయ్య నాయుడు గారు, శ్రీ బత్తి రెడ్డి గారు, శ్రీ రేవిళ్ళ రమేష్ గారు, శ్రీ జగదీశ్వర్ రెడ్డి గారు, శ్రీ దొరై రాజ్ రెడ్డి గారు, శ్రీ మోహన్ నాయుడు గారు, శ్రీ దామోదర్ రెడ్డి గారు, శ్రీ బాలాజీ నాయుడు గారు, శ్రీ జగన్నాథం నాయుడు గారు, శ్రీ మనోహర్ గారు, శ్రీ హరికృష్ణ గారు, శ్రీ సుదర్శన్ రెడ్డి గారు, శ్రీ మాధవయ్య గారు, శ్రీ బాబు నాయుడు గారు, శ్రీ మురళి గారు, శ్రీ అంకయ్య గారు, శ్రీ కుమారస్వామి గారు, శ్రీ విజయ్ కుమార్ గారు, శ్రీ పోలయ్య గారు, శ్రీ రమేష్ గారు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ పవన్ కళ్యాణ్ "హరిహర వీరమల్లు" చిత్ర విడుదల సందర్భంగా శ్రీకాళహస్తిలో భారీ బైక్ ర్యాలీ



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్



శ్రీ పవన్ కళ్యాణ్ గారు నటించిన "హరిహర వీరమల్లు" చిత్రం జూలై 24న విడుదల కానున్న సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొట్టేసాయి నాయకత్వంలో ఒక భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్ నుండి ప్రారంభమై నాలుగు వీధులు, పానగల్, ఏపీ సీడ్స్ మీదుగా ప్రయాణించి, పెళ్లి మండపం వద్ద నుండి తిరిగి బస్టాండ్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి అభిమానులు, జనసేన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొట్టేసాయి మాట్లాడుతూ, "హరిహర వీరమల్లు" చిత్రం ఒక చారిత్రాత్మక చిత్రమని, బాక్సాఫీస్ వద్ద కొత్త చరిత్ర సృష్టించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో మొగలుల పాలనలో జరిగిన అకృత్యాలు, హిందువులపై జరిగిన దాడులను చిత్రీకరించినట్లు తెలిపారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు భవిష్యత్తులో డిప్యూటీ సీఎం అయిన తర్వాత విడుదలవుతున్న మొదటి చిత్రం కావడంతో, అభిమానులు మరియు జనసేన కార్యకర్తలు ఈ చిత్రం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని, బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం అద్భుతమైన విజయాన్ని సాధిస్తుందని ఆయన ఊహించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, మహేష్, గరికపాటి చంద్ర, తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పాల గోపి, పేట చంద్ర, పేట చిరంజీవి, పర్వతాల హరి, ఢిల్లీ బాబు, రాఘవ, బద్రి, శశి, మోహన్, మహేష్, లక్ష్మణ్, మణి, చందు, సురేష్, ప్రదీప్, రాజా, సాయి తేజ, హరికృష్ణ, భాను, ముని చంద్ర, మనోజ్, నవీన్ మరియు శ్రీ పవన్ కళ్యాణ్ గారి అభిమానులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బీడీ బాలాజీ నియామకం

## 2018-20 వరకు మండల అధ్యక్షుడుగా సేవలు

రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 22



తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాసులు మంగళవారం జిల్లా ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులను ప్రకటించారు.రేణిగుంటకు చెందిన బిజెపి సీనియర్ నేత, దశాబ్దం కాలం పాటు బిజెపికి సేవలందించిన బీడీ బాలాజీ నీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాసులు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా బీడీ బాలాజీ మాట్లాడుతూ పార్టీ లో క్రమశిక్షణగా మెలుగుతూ అందరినీ కలుపుకొని పార్టీ బోలోపేతానికి కృషి చేస్తానని వెల్లడించారు. అలాగే నాకు అప్పగించిన పదవికి వన్నె తెచ్చే విధంగా నడుచుకుని పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీకి విధేయుడుగా పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకొని, సీనియర్ నేతల మనసులను గెలుచుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాక్షేత్రంలో నిత్యం అందుబాటులో ఉండి, కూటమి నేతలతో సమన్వయం చేసుకొని ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని, అలాగే పార్టీ బలోపేతానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు. నాకు ఈ పదవి కి ఎంపిక చేసిన జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులకు, మరియు సీనియర్ నేతలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో ఏడుగురు ఉపాధ్యక్షులను, ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఎనిమిది మంది కార్యదర్శులను అలాగే సోషల్ మీడియా కన్వీనర్, ఐ టి వింగ్ కన్వీనర్లను ఒక్కొక్కరిని ఎంపిక చేశారు.

# ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ కూటమి కుట్రలో భాగమే

పూతలపట్టు నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షులు ఆవుల రమణ

ఐరాల జులై 23 స్వర్ణ సాగరం



ఐరాల మండలం,చిత్తూరు జిల్లాలో వైఎస్ఆర్సిపి పార్టీకి పెద్దదిక్కుగా ఉన్న పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక ఎంపీ మిధున్ రెడ్డి ని అన్యాయంగా కూటమి ప్రభుత్వం లిక్కర్ కేసులో ఇరికించింది, పెద్దిరెడ్డి కుటుంబం పై అనేకమైన ఆరోపణలు చేసి ఏ ఒక్కటి నిరూపించలేక పోయినప్పటికీ చివరికి లిక్కర్ స్కామ్ లో అక్రమంగా అరెస్ట్ చేయడం మంచి పద్ధతి కాదని, ఈరోజు ఐరాల మండలంలో విలేకరులతో మాట్లాడుతూ ఆవుల రమణ మూడు పర్యాయాలు ఎంపీగా పనిచేసిన మిథున్ రెడ్డి మచ్చలేని నాయకుడిగా తిరిగి వస్తారు, పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా అనగదొక్కడం ఈ కూటమి ప్రభుత్వానికి సరికాదని తెలిపారు ప్రజలందరూ అక్రమ అరెస్టులను గమనిస్తున్నారని కూటమి ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని పూతలపట్టు నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షులు ఆవుల తెలిపారు.

# శ్రీకాళహస్తి అరవ కొత్తూరు గ్రామంలో ముళ్ళ కంపల తొలగింపు

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి శాసనసభ్యులు శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఏఎంసి మాజీ చైర్మన్ శ్రీ రంగినేని చెంచయ్య నాయుడు గారు మరియు శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు శ్రీ అక్షింతల కృష్ణ యాదవ గారి సూచనలతో, అరవ కొత్తూరు గ్రామ మార్గంలో ఉన్న స్కిట్ కాలేజీ కట్టపై అధికంగా పెరిగిన ముళ్ళ కంపల వల్ల ప్రయాణికులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ కంపల వల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉందని, పాదచారులు నడిచి వెళ్ళడానికి కూడా ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గమనించిన అరవ కొత్తూరు గ్రామ టిడిపి ఇన్చార్జ్ శ్రీ తొట్టంబేడు బాలయ్య గారు స్వయంగా పరిశీలించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామస్తుల సమస్యను తీర్చాలనే ఉద్దేశ్యంతో, శ్రీ తొట్టంబేడు బాలయ్య గారు మరియు ఆయన అనుచరులు కట్ట ఇరువైపులా పెరిగిన ముళ్ళ కంప చెట్లను తొలగించేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. చాలా జాగ్రత్తగా, ఎవరికీ ఏ విధమైన హాని కలగకుండా కంప చెట్లను కత్తిరించి, తొలగించారు. తొలగించిన కంప చెట్లను అక్కడి నుండి తరలించి, కట్ట మార్గాన్ని పూర్తిగా శుభ్రం చేశారు. దీని వలన ప్రయాణికులు సురక్షితంగా ప్రయాణించేందుకు వీలు కల్పించారు. శ్రీ బాలయ్య గారి సేవా నిరతికి, ప్రజల సమస్యలపై స్పందించే తత్వానికి గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. ఇలాంటి సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తెచ్చితే వెంటనే పరిష్కరిస్తామని శ్రీ బాలయ్య గారు గ్రామస్తులకు భరోసా ఇచ్చారు.



# వారంలో పూర్తి.. ఉస్తాద్ భగత్ సింగ్‌పై పవన్ కల్యాణ్ కామెంట్స్ వైరల్



పవన్ కల్యాణ్ హరీష్ శంకర్ కాంబినేషన్ అంటే బాక్సాఫీస్ వద్ద అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో తెలిసిందే. గబ్బర్ సింగ్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ కాంబోలో వస్తోన్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్ ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ గ్లింప్స్ వీడియో నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. కాగా హరిహరవీరమల్లు జులై 24న విడుదల కానున్న నేపథ్యంలో ప్రస్తుతం ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు పవన్ కల్యాణ్. తాను నటిస్తోన్న మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్ గురించి పవన్ కల్యాణ్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ మీడియాతో చిట్‌చాట్‌లో ఆసక్తికర విషయం చెప్పి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. ఫ్యాన్స్, ఫాలోవర్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ గురించి లీక్ ఇచ్చేసి క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ కొనసాగుతుందని.. తన పార్ట్‌కు సంబంధించిన చిత్రీకరణ ఐదారు రోజుల్లో పూర్తవుతుందని చెప్పాడు పవన్ కల్యాణ్. అంటే పవన్ కల్యాణ్ మరోవైపు ఉస్తాద్ భగత్‌సింగ్‌ను కూడా పూర్తి చేసే పనిలో ఉన్నాడని అర్థమవుతుంది. తాజా కామెంట్స్‌తో పవన్ కల్యాణ్ తన సినిమాల కమిట్‌మెంట్స్‌ను పూర్తి చేసి.. రాజకీయాలపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టబోతున్నాడంటూ ఇండస్ట్రీలో తెగ చర్చించుకుంటున్నారు. ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా శ్లోక పాత్రలో కనిపించనుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తోన్నఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇంకేంటి మరి రానున్న రోజుల్లో ఉస్తాద్ భగత్ సింగ్‌కు సంబంధించి బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్స్ రెడీ అవుతున్నాయన్నమాట.


# 'ఆ జాబ్ వెట్టి చాకిరితో సమానం.. అప్పటికే భాయ్‌ఫ్రెండ్‌తో డేటింగ్'



యాంకర్‌గా కెరీర్ మొదలుపెట్టి తెలుగు స్టార్‌గా ఎదిగిన నటి అనసూయ. రంగస్థలంలో రంగమ్మత్తగా.. పుష్ప చిత్రంలో దాక్షాయణి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. సినిమాలతో పాటు సోషల్ మీడియా ఫుల్ యాక్టివ్‌గా ఉంటోన్న అనసూయ.. తాజాగా తన ఫ్యాన్స్‌తో మీట్ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా తన కెరీర్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. తాను ఓ వీఎఫ్ఎక్స్ కంపెనీలో పనిచేశానని అనసూయ తెలిపింది. అక్కడంతా వెట్టిచాకిరి చేయాల్సిందేనని.. ఎనిమిది గంటల పాటు వర్క్ చేయాలనే రూమ్ ఏమి ఉండదని చెప్పింది. ఒక ప్రాజెక్ట్ తీసుకుంటే ఇచ్చిన టైమ్‌లోనే ఫినిష్ చేయాలని అనసూయ వివరించింది. టైమ్‌లోనే తనను సుకుమార్, మెహర్ రమేశ్, త్రివిక్రమ్ లాంటి వాళ్లు తనను చూశారని వెల్లడించింది. ఎన్టీఆర్ నటించిన కంత్రి సినిమాకు మా టీమ్ వర్క్ చేసిందని.. అప్పుడు నేను కౌన్సిలర్‌గా, హెచ్‌ఆర్ ఉన్నానని అనసూయ వివరించింది. హాలీవుడ్‌తో పాటు తెలుగులో పలు సినిమాలకు వీఎఫ్ఎక్స్ చేశామని తెలిపింది. వీఎఫ్ఎక్స్‌లో కంపెనీలో పని చేసే సమయంలో తాను డేటింగ్‌లో ఉన్నానని అనసూయ రివీల్ చేసింది. నా లైఫ్‌లో ఒక్కరే బాయ్‌ఫ్రెండ్ ఉన్నాడని.. అతన్నే పెళ్లి చేసుకున్నాని వెల్లడించింది. అంతేకాకుండా తనకు పవిత్ర ?అనే పేరు మా అమ్మ పెట్టాలని అనుకుందని తెలిపింది. కానీ నాన్న వాళ్ల అమ్మగారి పేరు పెడదామని అనసూయ పెట్టేశారు. మా ముగ్గురికి అనసూయ, అంబిక, సాయి వైష్ణవి అని పెట్టారని గుర్తు చేసుకుంది.

ib

# సినీ నటుడు రానాకు ఈడీ మళ్లీ సమన్లు




ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కేసులో రానాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి సమన్లు జారీ చేసింది. ఆగస్ట్ 11న విచారణకు హాజరు కావాలని మసన్లలో పేర్కొంది. వాస్తవానికి నేడు(జులై 23) రానా ఈడీ విచారణకు హాజరు కావాల్సింది. కానీ ఆయన గడువు పొడిగించాలని ఈడీకి విజ్ఞప్తి చేశాడు. దీంతో తాజాగా మరో తేదిని ఖరారు చేస్తూ సమన్లు జారీ చేసింది. ఆగస్ట్ 11న కచ్చితంగా హాజరు కావాలంటూ సమన్లలో పేర్కొంది. సైబరాబాద్, సూర్యాపేట, పంజగుట్ట, మియాపూర్, విశాఖపట్నంలో లోన్ యాప్‌లపై నమోదైన వేర్వేరు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్) రిజిస్టర్ చేసిన విషయం తెలిసిందే. లోన్ యాప్‌లకు ప్రచారకర్తలుగా వ్యవహరించిన నటులు, సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు సహా మొత్తం 29 మందిని ఈసీఐఆర్‌లో చేర్చింది.




# రొమాంటిక్‌గా తేజ సజ్జా, రితికా నాయక్.. మిరాయి ఫస్ట్ సింగిల్ ఆన్ ది వే

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్నాడు యువ నటుడు తేజసజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న మరో పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. సినిమా కోసం ఎదురుచూస్తున్న వారి కోసం మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ వైబ్ ఉంది అప్‌డేట్ అందించారు. వైబ్ ఉంది అంటూ సాగే మెలోడీ ట్రాక్‌ను జులై 26న తెలుగుతోపాటు పలు ప్రధాన భాషల్లో విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తేజ సజ్జా, రితికా నాయక్ రొమాంటిక్ ఫోజులో ఉండటం చూడొచ్చు. మిరాయి అనుకున్న షెడ్యూల్ ప్రకారమే 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో విడుదల కానున్నట్టు ప్రకటించి సినిమా వాయిదా పుకార్లకు చెక్ పెట్టారు మేకర్స్. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని ఇప్పటికే వార్తలు రాగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

# మాస్ సినిమాతో సూర్య..



'కంగువ'తో ఓ రేంజులో దెబ్బతిన్న సూర్య.. 'రెట్రో'తో కొంతమేర పర్వాలేదనిపించుకున్నాడు. ఎందుకంటే తమిళంలో మోస్తరుగా ఆడిన ఈ చిత్రం.. తెలుగులో మాత్రం ఘోరమైన ఫ్లాప్ అయింది. ఈ క్రమంలోనే ఇప్పుడు 'కరుప్పు' మూవీతో వస్తున్నాడు. బుధవారం సూర్య పుట్టినరోజు సందర్భంగా టీజర్ రిలీజ్ చేశారు. 'కరుప్పు' అంటే తమిళంలో నలుపు అని అర్థం. మరి దర్శకనిర్మాతలు ఏం ఆలోచించారో ఏమోగానీ అదే టైటిల్‌ని యధాతథంగా ఉంచేశారు. టీజర్ చూస్తుంటే కూడా తమిళ ఫ్లేవర్ ఎక్కువగానే కనిపిస్తుంది. కాకపోతే మాస్ సీన్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో సూర్య సరసన త్రిష హీరోయిన్‌గా చేస్తోంది. ఆర్జే బాలాజీ దర్శకుడు.